


మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల-పెద్దపల్లి-అసిఫాబాద్-మంచిర్యాల
ఆదివారం | 19 | ఏప్రిల్ | 2026 | పేజీలు 15 | www.manamepaper.com


# పంటల మార్పిడితో అధిక దిగుబడులు

**ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు**

**ఓదెల ఏప్రిల్ 18,(మనం న్యూస్) :** పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామ వ్యవసాయ మార్కెట్ యార్డులో శనివారం మార్క్‌ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోళ్ల కేంద్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్,పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు మండల, స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ వీప్ ఎమ్మెల్యే విజయ రమణారావు మాట్లాడుతూ...ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం రైతు సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. గతంలో మొక్కజొన్న రైతులకు ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని,ఈ సీజన్ ముందుగానే కొనుగోలు కేంద్రాలను అందుబాటులోకి తీసుకొస్తున్నామన్నారు. రైతులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని,మొక్కజొన్న క్వింటాకు 2,400/- రూపాయల మద్దతు ధర నిర్ణయించిందన్నారు.రైతుల సౌకర్యార్థం మార్క్‌ఫెడ్ ద్వారా వ్యవసాయ మార్కెట్ కమిటీల..

# ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

**ఈ నెల 20 నుంచి 26 వరకు సంక్షేమ వారాన్ని అమలు చేయాలి**

**రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణ రావు**




**పెద్దపల్లి, ఏప్రిల్ 18 (మనం ప్రతినిధి) :** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు 7 రోజుల పాటు సంక్షేమ వారాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి పెద్దపల్లి సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ..

2

# ప్రజలకు న్యాయం చేరువ చేసేందుకు అదనపు కోర్టులు

**హైకోర్టు న్యాయమూర్తి రేణుక యర**



**కోరుట్ల నియోజకవర్గంలో పట్టణంలోని జూనియర్ సివిల్ జడ్జి, జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు సముదాయంలో శనివారం మొదటి తరగతి అదనపు జూనియర్ సివిల్ జడ్జి కమ్ అదనపు జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ కోర్టును హైకోర్టు న్యాయమూర్తి రేణుక యర ప్రారంభించారు. ఈ నూతన కోర్టు ఏర్పాటుతో ప్రజలకు న్యాయ సేవలు మరింత సులభంగా, వేగంగా అందుబాటులోకి వస్తాయని న్యాయమూర్తి సూచించారు.**

**కోరుట్ల ఏప్రిల్ 18 (మనం న్యూస్) :** ప్రజలకు విస్తృత ప్రచారం కల్పించాలని కోరారు. ఈసందర్భంగా కోరుట్ల కోర్టుకు వచ్చిన న్యాయమూర్తికి ఆర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం సర్వ మత పెద్దల సమక్షంలో పురోహితులు, పాస్టర్, ముస్లిం మత గురువు కరీం మౌలానా ప్రార్థన చేసి ప్రారంభించారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీసుల గౌరవ వందనాన్ని హైకోర్టు న్యాయమూర్తి రేణుక యర స్వీకరించారు.

- మిగతా 2లో..

# ప్రభుత్వ పాఠశాలలు, వసతి గృహాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

మొదటి పేజీ తరువాయి



99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలలలో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలలో, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని తెలిపారు. విద్యార్థులకు క్విజ్, విద్య విశ్లేషణ, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మత్తు పనులను చేపట్టాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు న్యాయం చేరువ చేసేందుకు అదనపు కోర్టులు

మొదటి పేజీ తరువాయి




ఈ సందర్భంగా కోర్టు ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో న్యాయమూర్తి మాట్లాడాతూ. కరీంనగర్ జిల్లా కోర్టులో తాను గతంలో న్యాయమూర్తిగా పని చేశానని చెప్పారు. జిల్లా ప్రజలతో మంచి అనుబంధం ఉందన్నారు. కోరుట్లలో అదనపు కోర్టు ప్రారంభించుకోవడం అభినందనీయమన్నారు. కోరుట్లలో వెటర్నరీ కళాశాల ముందు నూతనంగా నిర్మిస్తున్న కోర్టులో మౌళిక వసతుల కల్పనకు కృషి చేస్తానని న్యాయమూర్తి చెప్పారు. కోరుట్ల కోర్టులో రెగ్యులర్ న్యాయమూర్తి నియామకానికి చర్యలు తీసుకుంటానని ఆమె హామీ ఇచ్చారు. అనంతరం కూచిపూడి నాట్యంతో అలరించిన విద్యార్థినిలకు న్యాయమూర్తి పురస్కారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా న్యాయమూర్తి రత్న పద్మావతి, అడిషనల్ జిల్లా న్యాయమూర్తి సునీత రవీందర్‌రెడ్డి, మెట్‌పల్లి సబ్ కోర్టు జడ్జి నాగేశ్వరరావు, జగిత్యాల సబ్ కోర్టు జడ్జి వెంకట మల్లిక్ సుబ్రహ్మణ్య శర్మ, కోరుట్ల జూనియర్ సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి పావనీ, మెట్‌పల్లి సివిల్ జడ్జి కోర్టు న్యాయమూర్తి అరుణ్ కుమార్, మెట్‌పల్లి డీఎస్పీ రాములు, కోరుట్ల సర్కిల్ ఇన్స్పెక్టర్ సురేష్ బాబు, మెట్పల్లి సర్కిల్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్, సబ్ ఇన్స్పెక్టర్ చిరంజీవి,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు తోట ఆంజనేయులు, సీనియర్ న్యాయవాదులు బోయిని సత్య నారాయణ, ముబీన్ పాషా , చెన్న విశ్వనాథం, అబ్దుల్ హఫీజ్, ఏపీజీ గోనె రాజేష్ ఖన్నా, కోరుట్ల, మెట్ పల్లి, జగిత్యాల బార్ అసోసియేషన్ న్యాయవాదులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# పంటల మార్పిడితో అధిక దిగుబడులు

మొదటి పేజీ తరువాయి

డీసీఎంఎస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని, ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. నాణ్యత ప్రమాణాల ప్రకారం మొక్కజొన్నలను కేంద్రాలకు తీసుకురావాలని సూచించి,రైతులు సద్వినియోగం కోరారు.పంటల మార్పిడి చేయడం వల్ల రైతులు అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు.అంతేకాక పంటల మద్దతు ధర పెంచడం వల్ల సీడ్ కంపెనీలు ధరలు పెంచాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి, సర్పంచ్ లు ఫోరం అధ్యక్షుడు పిట్టల రవికుమార్,కాంగ్రెస్ పార్టీ నాయకులు అళ్ళ సుమన్ రెడ్డి, ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రెడ్డి రజినీకాంత్,అంబాల కొమురయ్య,విజేందర్ రెడ్డి,ఆకుల మహేందర్,పడాల రాజు,కంకణాల భాస్కర్ రెడ్డి,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారు



గంగాధర, ఏప్రిల్ 18, ( మనం న్యూస్ ): పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లుపై కాంగ్రెస్ పార్టీ అనుసరించిన వైఖరిని వ్యతిరేకిస్తూ శనివారం గంగాధర మండలం మధురానగర్ చౌరస్తా వద్ద భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీజేపీ కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేసి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. అనంతరం బీజేపీ మండల అధ్యక్షులు పంజాల ప్రశాంత్ మాట్లాడుతూ మహిళల హక్కులు, సాధికారతకు కాంగ్రెస్ పార్టీ అడ్డంకిగా వ్యవహరిస్తోందని విమర్శించారు. పార్లమెంట్‌లో మహిళా రిజర్వేషన్ బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేయడం ద్వారా కాంగ్రెస్ పార్టీ మహిళల అభివృద్ధి, సాధికారతపై నమ్మకద్రోహం చేసిందని అన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం మహిళా సాధికారత కోసం తీసుకువచ్చిన ఈ కీలక బిల్లును వ్యతిరేకించడం ద్వారా కాంగ్రెస్ పార్టీ యొక్క మహిళా వ్యతిరేక వైఖరి బహిర్గతమైందని తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి మహిళలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. మహిళల హక్కులను కాంగ్రెస్ పార్టీ కాలరాస్తోందని, దీనిపై మహిళలు రోడ్లపైకి వచ్చి నిరసన తెలపాలని బిజెపి నాయకులు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుల కోల అశోక్, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎడవల్లి శశిధర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా అధికార ప్రతినిధి మల్యాల వినయ్ సాగర్, కిసాన్ మోర్చా నాయకులు సుద్దాల రవీందర్ రెడ్డి, పెంచాల రాములు, ఆకుల మనోహర్ మండల ఉపాధ్యక్షులు గంకిడి చంద్రారెడ్డి, బొమ్మ కంటి రాజిరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శిలు రేండ్ల శ్రీనివాస్, తాళ్ల రాజశేఖర్, మండల నాయకులు గాలిపెల్లి శ్రీనివాస్, పృధ్విధర్ గౌడ్, జోగు అజయ్, హర్ష రాజు, వెంకట్ రెడ్డి, రావుల సత్యనారాయణ, సర్వ వినోద్, బత్తిని శ్రీధర్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు దయ్యాల ప్రణయ్, వోడ్నాల రాజు, గరిగంటి సుమన్, తూము కరుణాకర్, చిందం ఆంజనేయులు, బండ అనిల్, దుబ్బాసి బాలు, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# జమ్మికుంటలో బీజేపీ నాయకుల ధర్నా, రాస్తారోకో



జమ్మికుంట, ఏప్రిల్ 18 (మనం న్యూస్): పార్లమెంటులో కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ 33% బిల్లుకు కాంగ్రెస్ పార్టీ మరియు మిత్రపక్షాలు వ్యతిరేకంగా ఓటు వేసి అడ్డుకోవాడాన్ని నిరసిస్తూ శనివారం జమ్మికుంట పట్టణ బిజెపి ఆధ్వర్యంలో ధర్నా, రాస్తారోకో చేసి కాంగ్రెస్ పార్టీకి, రాహుల్ గాంధీ కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా పట్టణ, మండల అధ్యక్షులు కొలకాని రాజు, దొంతరవేన రమేష్ యాదవ్, నిరుపరాణి, కేస స్వరూప మాట్లాడుతూ... ఎన్నో ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ కోసం ఎదురుచూస్తున్న మహిళలకు కాంగ్రెస్ పార్టీ మరియు దాని మిత్రపక్షాలు శుక్రవారం నరేంద్ర మోడీ ప్రభుత్వం పార్లమెంట్లో ప్రవేశపెట్టిన మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకునేందుకు అన్ని పార్టీలు ఒక్కటై బిల్లుకు వ్యతిరేకంగా ఓటు వేసి మహిళలపై రాహుల్ గాంధీకి ఉన్న సామాజిక వివక్ష చూపించి, ఉద్యోగ, విద్య, రాజకీయాల్లో వివక్ష చూపడం కాంగ్రెస్ పార్టీకి అలవాటై పోయిందని, కాంగ్రెస్ పార్టీలో ఉన్న మహిళలు కాంగ్రెస్ వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు, రాజకీయ, సామాజిక నిర్ణయాల్లో మహిళల అభిప్రాయాన్ని పట్టించుకోకపోవడం యూపిఏ కూటమికి సిగ్గుచేటు అని అన్నారు. ప్రతి గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులను మహిళలు అడ్డుకొని తమ నిరసన తెలపడానికి మహిళా లోకం సిద్ధంగా ఉందని కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. ఏది ఏమైనా నరేంద్ర మోడీ మహిళా రిజర్వేషన్ బిల్లును రానున్న రోజుల్లో అమలు చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శీలం శ్రీనివాస్, కైలాసకొటి గణేష్, రాచపల్లి ప్రశాంత్, ఆకుల రాజేందర్, రాజేష్ ఠాకుర్, ఆడువాల శ్రీధర్, కొమ్ము అశోక్, రాకేష్ ఠాకూర్, పూల్లూరి ఈశ్వర్, గుర్రం పరుశురాం, ఆకుల తిరుపతి, మహిళా మోర్చ అధ్యక్షురాలు గంగా భవాని, తుర్పాటి శంకర్, శ్రీవర్తి ప్రవీణ్, అఖిల్, పూల్లూరి ప్రశాంత్, తిరుపతి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 20 న జరిగే ముఖ్యమంత్రి బహిరంగ సభను విజయవంతం చేయాలి



ఓదెల ఎప్రిల్ 18,(మనం న్యూస్) : పెద్దపల్లి జిల్లా ఓదెల మండలంలోని పొత్కపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన సర్పంచులు,కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వ విప్,శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు మాట్లాడారు. ఏప్రిల్ 20 సోమవారం మంథని నియోజకవర్గం లోని కాటారం మండల కేంద్రంలో జరగబోయే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బహిరంగ సభకు పతి గ్రామం నుండి అధిక సంఖ్యలో నాయకులు,కార్యకర్తలు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల సర్పంచులు,మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై ఉద్యోగులకు అవగాహన సదస్సు



మంథని ఏప్రిల్18 (మనం న్యూస్)రాష్ట్ర ప్రభుత్వము ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా శనివారం మంథని డిపో మేనేజర్ వి.శ్రవణ్ కుమార్ ఆధ్వర్యంలో రోడ్డు భద్రతపై మంథని డిపోలో ఉద్యోగులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆర్టిఏ మెంబర్ మంథని సురేష్,ఆర్టిఏ వెహికల్ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ ముఖ్య అతిథులుగా హాజరైనారు.మంథని సురేష్ మాట్లాడుతూ రోడ్డు భద్రత విషయంలో మార్పు మనం నుండే మొదలు కావాలని ప్రతి ఒక్క పౌరుడు రోడ్డు భద్రత పాటించాలన్నారు.హెల్మెట్ ధరించి ద్విచక్ర వాహనం నడపాలని, వేగం కన్నా ప్రాణం మిన్న అని,మద్యం సేవించి వాహనం నడప రాదని,సెల్ ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదని కోరారు. ఆర్టిఏ వెహికిల్ ఇన్స్పెక్టర్ వంశీకృష్ణ మాట్లాడుతూ ఆర్టీసీ మంథని డిపోలో సంవత్సరంలో జీరో పర్సెంట్ యాక్సిడెంట్ నమోదవడం అవడం చాలా గొప్ప విషయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ముగ్గురు యాక్సిడెంట్ ఫ్రీ డ్రైవర్లకు సన్మానం చేసి బహుమతులు అందజేశారు.ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థులకు రోడ్డు భద్రతపై వ్యాచారచన, డ్రాయింగ్ పోటీలు నిర్వహించి అందులో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురి విద్యార్థులకు బహుమతులు అందజేశారు.కార్యక్రమంలో ఆర్టీసీ హెడ్ కానిస్టేబుల్ ఎంసాగర్ రెడ్డి,డిపో అసిస్టెంట్ మేనేజర్ ఏంజిల్,మెకానికల్ సూపర్వైజర్ ఇక్బాల్, డిప్యూటీ సూపరిండెంట్ సుజాత,బాలికల పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్,అధిక సంఖ్యలో ఆర్టీసీ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మనోజ్ఞను అభినందిస్తున్న మంత్రి శ్రీధర్‌బాబు



మంథని ఏప్రిల్18 (మనం న్యూస్) మంథని మండలంలోని తెలంగాణ మైనారిటీ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ సొసైటీ లోఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం బైపిసిలో 440కి గాను 436 మార్కులు సాధించిన ఖానాపూర్ కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు, ఖానాపూర్ మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్ మేనఅల్లుడు సందెవెన పోషం కూతురు సందేవెన మనోజ్ఞను రాష్ట్రఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శాలువతో సత్కరించి అభినందించారు.

## నీటి కొరత నివారణ చర్యలు చేపట్టిన మున్సిపల్ చైర్మన్



మంథని ఏప్రిల్18 (మనం న్యూస్) : వేసవి కాలంను దృష్టిలో పెట్టుకొని నీటి నివారణ చర్యల్లో భాగంగా ప్రజల సౌకర్యార్థం12వ వార్డు లో శనివారం మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ స్థానిక కౌన్సిలర్లతో కలిసి నీటి బోర్ల పనులకు కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వేముల.లక్ష్మి- సమ్మయ్య,స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు,ప్రజలు, పాల్గొన్నారు.

## హైదరాబాదుకు తరలివెళ్లిన ఉద్యమకారులు




మంథని,ఏప్రిల్18 (మనం న్యూస్)తమ హక్కుల సాధన కోసం ఉద్యమకారులు చలో హైదరాబాద్ కార్యక్రమంలో భాగంగా శనివారం హైదరాబాదుకు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్యమకారుల సమస్యలు ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఒక్కొక్కరికి 250 గజాల స్థలం, ఐడి కార్డు,బస్ పాస్ లాంటి సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. హైదరాబాద్ కు తరలి వెళ్ళిన వారిలో తెలంగాణ ఉద్యమకారులు మంథని విజయకుమార్, ఎక్కేటి అనంతరెడ్డి, వేల్పుల గట్టయ్య, కాసిపేట వెంకటేష్, కుంట బద్రి,దేవాళ్ల విజయ్ కుమార్, గోగుల రాజిరెడ్డి,జాడి జంపయ్య,కాసిపేట సాంబన్న,బండారి సుధాకర్,గుర్రం దేవేందర్,బుచ్చయ్య గౌడ్,మంథని సాయి, తదితరులు తరలి వెళ్లారు.

## డయాలసిస్ కేంద్రం ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



జమ్మికుంట, ఏప్రిల్ 18 (మనం న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కిడ్నీ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కొత్తగా డయాలసిస్ కేంద్రాలను ఏర్పాటు చేస్తున్న క్రమంలో జమ్మికుంట సామాజిక ఆరోగ్య కేంద్రానికి డయాలసిస్ మంజూరు అయ్యింది. ఈ నేపథ్యంలో శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకట రమణ, డి సి హెచ్ కృష్ణ ప్రసాద్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్ తో కలిసి సామాజిక ఆరోగ్య కేంద్రంలో డయాలసిస్ కు అవసరమైన మౌలిక సదుపాయాలు పడకలు, తగినంత స్థలం, గదులు, తాగునీటి లాంటి సౌకర్యాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ డయాలసిస్ కేంద్రం ఏర్పాటు వల్ల కిడ్నీ రోగులకు ఊరట దక్కడంతో పాటు సుదూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా దగ్గరలోనే డయాలసిస్ చేయించుకోవచ్చు అని అలాగే పరిశీలన లో భాగంగా లేబర్ రూమును, వార్డులను, రికార్డులను పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు ఇచ్చారు. ప్రతి గర్భిణీకి మెరుగైన వైద్యం అందించాలని సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని ఆసుపత్రికి వచ్చే రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, సిబ్బంది సమయపాలన పాటించాలని విధుల్లో అలసత్వం ప్రదర్శించవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో డి సి హెచ్ కృష్ణ ప్రసాద్, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ శ్రవణ్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సదానందం, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## క్లిక్ బుక్ సృష్టికర్త విద్యార్థి మనోహర్



శంకరపట్నం ఏప్రిల్ 18 ( మనం న్యూస్) : విద్యార్థి దశ దశ నుండే సాఫ్ట్వేర్ రంగంలో తను ఒక విప్లవాత్మక సాఫ్ట్వేర్ ను రూపొందించాలని లక్ష్యాన్ని పెట్టుకున్న విద్యార్థి మోరె మనోహర్ ను ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు, ప్రోత్సహించి చేయూతనందిస్తే సాంకేతిక రంగంలో మరెన్నో విప్లవాత్మక వెబ్సైట్లను సృష్టించేందుకు మనోహర్ ముందుకు సాగగలరని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ అన్నారు. ఈ సందర్భంగా హెచ్ఎం నీరజ మాట్లాడారు కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గం శంకరపట్నం మండలం మొలంగూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యను అభ్యసించి పదవ తరగతి విద్య పూర్తి చేసుకున్న మోరె మనోహర్ ను క్యాన్సర్ మహమ్మారి తన శరీరంలోకి చొరబడి విద్యార్థి మేధస్సును హరించేందుకు చూసిన, కీమో చేయించుకున్న మనోహర్ క్యాన్సర్ మహమ్మారికి అదరలే బెదరలే తన మనోధైర్యముతో 2026 సంవత్సరం 10వ తరగతి పోటీ పరీక్షలకు హాజరై, పరీక్షలు కద దిగ్విజయం చేసుకొని, ముందుకు సాగుతున్నాడని స్వచ్ఛంద సంస్థల నిర్వాహకులు క్లిక్ బుక్ అంటే విద్యార్థులకు ఉపయోగపడే మెటీరియల్ సాఫ్ట్వేర్ సృష్టికర్త మనోహర్ ఏఐ లేటెస్ట్ వర్షన్, ఏఐ చాట్ బాట్, వాయిస్ ఏజెంట్ జిపిటి లైబ్రరీ ఇతర సామాగ్రి విద్యార్థులకు ఉపయోగపడే సాంకేతిక పరిజ్ఞానంతో వెబ్ సైడ్ సృష్టించాడని దానిని ప్రజెంటేషన్ చేసి మనోహర్ విద్యార్థులకు ఉపాధ్యాయ బృందానికి గ్రామస్తులకు అవగాహన కల్పించినట్లు పేర్కొన్నారు. మనోహర్ ను అండగా ఉండి ప్రోత్సహిస్తే మరిన్ని అద్భుతాలు సృష్టించే నైపుణ్యం కలదని, ప్రోత్సహించాలని హెచ్ఎం నీరజ కోరారు. గ్రామ సర్పంచ్ పూదరి రాజు, ఉపసర్పంచ్ దండు రాజేష్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, గ్రామం మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు మనోహర్ ను అభినందించారు.

## శాతవాహనలో ప్రశాంతంగా డిగ్రీ పరీక్షలు



కరీంనగర్ రూరల్ ఏప్రిల్ 18 (మనం న్యూస్) : శాతవాహన విశ్వవిద్యాలయంలో బిఏ, బీకాం, బీఎస్సీ కోర్సులలో రెండవ సెమిస్టర్ పరీక్షలు ప్రశాంతంగా నడుస్తున్నాయి, పరీక్షలు ఉదయం 09=00 గంటల నుండి మధ్యాహ్నం 12=00 గంటల వరకు నడుస్తున్నాయి. విశ్వవిద్యాలయ ఉ పకులపతి ఆచార్య యు.ఉమేష్ కుమార్ ఆకస్మిక తనిఖీలో భాగంగా కరీంనగర్ పట్టణంలోని అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాలను, వివేకానంద డిగ్రీ కళాశాల, అపూర్వ మహిళా డిగ్రీ కళాశాలను పరీక్షా నియంత్రణాధికారి డాక్టర్ డి సురేష్ కుమార్ తో కలిసి సందర్శించి పరీక్షలు నడు-స్తున్న తీరును పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ పరీక్షలను పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నామని పరీక్షలు ముగిసిన అనంతరం మూల్యాంకనం కూడా తొందరగా చేపట్టి ఫలితాలను సకాలంలో తీసుకొచ్చేందుకు అవసరమైన ప్రయత్నాలు చేస్తామని తెలియజేసారు.

## సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో కొబ్బరికాయల వేలం పాట




ఏప్రిల్ 18, 2026 (మనం న్యూస్) : చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలోని చారిత్రక శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాల సందర్భంగా కొబ్బరికాయలు అమ్ముకొనుటకు ప్రోగు చేసుకొనుటకు శనివారం వేలం పాట నిర్వహించారు. ఆలయ నిర్వహణాధికారి కొండపర్తి రాజ్ కుమార్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ చొల్లేటి శంకరయ్య ఆధ్వర్యంలో దేవాదాయ శాఖ ఇన్ స్పెక్టర్ పాము సత్యనారాయణ వేలం పాటను నిర్వహించారు. ఈ వేలం పాటలో జాతర బ్రహ్మోత్సవాల మాసం రోజులపాటు కొబ్బరి కాయలు అమ్ముకొనే హక్కును హుజురాబాద్ కు చెందిన మోట పోతుల రాకేష్ 45,100కు దక్కించుకున్నారు. అలాగే కొబ్బరికాయ వక్కలు ప్రోగు చేసుకునే హక్కును 8వేల ఒక వందకు దక్కించుకున్నారు ఆలయ ఈవో రాజ్ కుమార్ తెలిపారు. బ్రహ్మోత్సవాలను ఏప్రిల్ 27నుండి మే 5వరకు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నట్లు ఈవో రాజ్ కుమార్ , ఆలయ కమిటీ చైర్మన్ చొల్లేటి శంకరయ్య లు వివరించారు. బ్రహ్మోత్సవాలను గతంలో కంటే ఈసారి మరింత వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ రికార్డు అసిస్టెంట్ బుట్ల కవిత, ఆలయ అర్చకులు శేషం శ్రీనివాసా చార్యులు, ఆలయ ధర్మకర్తలు గందె రాజయ్య, జీల సంపత్, శేషం నరసింహాచార్యులు, ఎనగందుల శారద, లక్ష్మణ్, డీజే రాజు, ములుగురి శ్రీనివాస్, రాజయ్య, అశోక్, భక్తులు ఆలయ సిబ్బంది ఉన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే అరెపల్లి మోహన్

శంకరపట్నం ఏప్రిల్ 18 (మనం న్యూస్) : రోడ్డు ప్రమాదంలో ఇటీవల మృతి చెందిన మీస రవీందర్ కుటుంబాన్ని పరామర్శించిన మానకొండూరు మాజీ ఎమ్మెల్యే, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ మాజీ విప్ ఆరెపల్లి మోహన్ శనివారం పరామర్శించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మోహన్ మాట్లాడుతూ శంకరపట్నం మండలంలోని కొత్తగట్టు గ్రామానికి చెందిన, శ్రీ మత్స్య గిరింద స్వామి ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు మీస రవీందర్ ఏప్రిల్ 9న రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా రవీందర్ కుటుంబాన్ని పరామర్శించి మృతి కి గల కారణాలు అడిగి తెలుసుకుని, ప్రగాడ సానుభూతి వ్యక్తం చేసి, ఆ కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించినట్లు మాజీ ఎమ్మెల్యే మోహన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపీటీసీ, మాజీ మత్స్య గిరింద్ర స్వామి దేవస్థానం చైర్మన్ ఉప్పుగల్లు మల్లారెడ్డి రవీందర్ కుటుంబ సభ్యులు తదితరులు ఉన్నారు.




## శ్రీకాంత్‌ను పరామర్శించిన మాజీ చైర్మన్ కొత్త శ్రీనివాస్



మంథని ఏప్రిల్18 (మనం న్యూస్) : పెద్దపల్లి ప్రభుత్వ హాస్పటల్లో రేపాక శ్రీకాంత్ ను శనివారం మాజీ సింగల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్ పరామర్శించారు. గురువారం రాత్రి బేగంపేట్ ఎక్స్ రోడ్ లో రోడ్డు ప్రమాదానికి గురికాగా శ్రీకాంత్ ఆరోగ్య పరిస్థితిని ఆయన అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పుట్టపాక గ్రామ సర్పంచ్ కన్నూరి రాజబాబు,ఉప సర్పంచ్ ఎడ్ల శ్రవణ్ కుమార్,మల్లారం సర్పంచ్ పొట్ల శ్రీకాంత్, వార్డ్ మెంబర్ సుదర్శన్, తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ పాఠశాల అభివృద్ధికి కృషి



పెద్దపెల్లి టౌన్ ఏప్రిల్ 18 (మనం న్యూస్): పెద్దపల్లి పట్టణం లోని కమాన్ రోడ్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ను ప్రైవేట్ కు ధీటుగా అభివృద్ధి చేసేందుకు అన్నివిధాలా సహకరిస్తానని పెద్దపల్లి మున్సిపల్ 29 వ వార్డు కౌన్సిలర్ ఇల్లందుల రజిని అన్నారు. పాఠశాలలో జరిగిన వర్షికోత్సవ కార్యక్రమం లో ముఖ్యతిథిగా పాల్గొని ప్రశంగించారు. ఈ సందర్భంగా విద్యార్థుల ప్రదర్శించిన నృత్యలు అందరిని ఆకర్శించాయి. అనంతరం కార్యక్రమంలో ముఖ్యతిధిగా పాల్గొన్న కౌన్సిలర్ ఇల్లందుల రజిని కృష్ణమూర్తి ని పాఠశాల ఉపాధ్యాయులు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మజా రాణి, పెద్దపల్లి క్లస్టర్ సిఆర్ పి బాలసాని వెంకటేశం, ఉపాధ్యాయులు శ్యామల, స్రవంతి, అనూష తల్లి దండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రేచపల్లిలో పోషణ పక్షం కార్యక్రమం



సారంగాపూర్ ఏప్రిల్ 18 మనం న్యూస్:సారంగాపూర్ మండలంలోని రేచపల్లి గ్రామంలో శిశు సంక్షేమ శాఖ ధర్మపురి ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా 0 నుండి 6 సంవత్సరాల పిల్లల పోషణ, ఆరోగ్యం, మెదడు అభివృద్ధి పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. పిల్లల ఎదుగుదలలో తల్లిదండ్రులు ముఖ్యంగా తండ్రులు సంరక్షకులు చురుకుగా పాల్గొనాలని అధికారులు సూచించారు. పిల్లలలో భాషాభివృద్ధి కోసం నానమ్మలు, తాతయ్యలు కథలు చెప్పాలని, ప్రతిరోజు పోషకాహారం అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించగా, ఆరు నెలల పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ప్రీ-స్కూల్ పిల్లలకు అసెస్మెంట్ కార్డులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బాస మహేష్ , పంచాయతీ సెక్రెటరీ రాముడుగు సంతోష్, వార్డ్ మెంబర్లు మోత్కూరి రమేష్, బోదనపు ఆనంద, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బోడ రెడ్డి, సూపర్వైజర్ లత, ఏఎన్ఎం శారద, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ టీచర్లు, తల్లులు, పిల్లలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య



గంగాధర, ఏప్రిల్ 18, ( మనం న్యూస్ ): బడీడు పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని, ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య అందుతుందని గంగాధర మండల విద్యాధికారి ఏనుగు ప్రభాకర్ రావు అన్నారు. శనివారం విద్యా వాహిని బడిబాట కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొండయ్యపల్లి, ర్యాలపల్లి, బురుగుపల్లి గ్రామాలలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచడమే లక్ష్యంగా గ్రామాలలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. గ్రామాల్లో ఇంటింటి ప్రచారంలో పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో నాణ్యమైన విద్య లభిస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులకు తెలిపారు. అలాగే ఉపాధి హామీ పనులు జరుగుతున్న ప్రదేశాలను సందర్శించి, అక్కడి కార్మికులకు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చేరేలా ప్రోత్సహించగా, బురుగు పల్లి గ్రామంలో కొంతమంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొండయ్యపల్లి సర్పంచ్ తిరుపతి (వినయ్ సాగర్), బురుగు పల్లి సర్పంచ్ దూలం కళ్యాణ్, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఇల్లందకుంటలో ఘనంగా పోషణ్ అభియాన్ సంబరాలు



ఇల్లందకుంట, ఏప్రిల్ 18 (మనం న్యూస్): ఇల్లందకుంట మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో 'పోషణ్ అభియాన్' కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా 15 మంది గర్భిణీ స్త్రీలకు సంప్రదాయబద్ధంగా శ్రీమంతాలు నిర్వహించగా, నలుగురు చిన్నారులకు అన్నప్రాశన కార్యక్రమం జరిపించారు. చిన్నారుల విద్యా వికాసాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రీ-స్కూల్ మేళా అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమానికి స్థానిక సర్పంచ్ దార సురేష్, ఎంఆర్ఓ భాస్కర్, ఎంపీడీఓ రాజేశ్వరరావు, ఎస్ఐ క్రాంతి కుమార్, ఐకేపీ ఏపీఎం స్వామి కుమార్ ముఖ్య అతిథులుగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రీ-స్కూల్ మేళాలో ఏర్పాటు చేసిన విద్యా సామగ్రి, చార్టులను పరిశీలించి చిన్నారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా మాత్రమే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా ప్రభుత్వం అందిస్తున్న పోషకాహారాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గర్భిణీలకు శ్రీమంతాలు నిర్వహించడం ద్వారా వారికి మానసిక ఉల్లాసం, శారీరక బలం కల్పించడమే లక్ష్యమని అన్నారు. పోషణ్ పక్వాడా కార్యక్రమంలో భాగంగా అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో స్థానికంగా లభించే ఆకుకూరలు, ధాన్యాలు, పౌష్టికాహార పదార్థాలతో ప్రత్యేక ప్రదర్శన నిర్వహించగా అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, మహిళలు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్సై చేతుల మీదుగా చలివేంద్రం ప్రారంభం

కాసిపేట, ఏప్రిల్ 18(మనంన్యూస్)కాసిపేట మండలం కోమటిచేను గ్రామం బస్టాప్ లో శనివారం స్థానిక ఎస్సై ఆంజనేయులు మినరల వాటర్ చలివేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ, స్థానిక దుర్గం వర్ష,కృష్ణ దంపతులు చలివేంద్రం ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. వేసవిలో వాహనదారులు, పాదచారుల దాహార్తి తీర్చుకోడానికి చాలా ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. స్థానిక సర్పంచ్ జాడి మాణిక్యం శంకర్, దుర్గం వర్ష కృష్ణ లు మాట్లాడుతూ,ఎండలు మండుతున్నాయని, ఈ బస్టాండ్ నుండి పల్లంగూడ,బుగ్గగూడెం,దుబ్బగూడెం తదితర గ్రామాల ప్రజలు రాకపోకలు చేస్తుంటారని, వారితో పాటు కార్మికులు, వాహనదారులు రద్దీ ఎక్కువగా ఉంటుందని, వారికి దృష్టిలో పెట్టుకుని ఏర్పాటు చేసిన చలివేంద్రం ఉపయోగకరంగా ఉంటుందని, రోజు మంచి నీరు, పెరుగు చల్ల అందుబాటులో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కడప అనంతరావు, దుర్గం సాగర్, కుమ్మరి శేఖర్,బిడ్డల శంకర్,సాయికుమార్ వార్డు సభ్యులు, స్థానికులు పాల్గొన్నారు.



# ప్రజలకు మేలు చేసే బిల్లులను అడ్డుకోవడమే కాంగ్రెస్ నైజం

## -బిజెపి జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి



హుజురాబాద్, ఏప్రిల్ 18 (మనం న్యూస్): మహిళాలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ కల్పించే, నారీ శక్తి వందన్ అధినియం బిల్లును కాంగ్రెస్, ఇండియా కూటమి అడ్డుకొని మహిళలకు తీవ్ర అన్యాయం చేశాయని, ఏప్రిల్ 17 దేశానికి, మహిళా లోకానికి చీకటి రోజు లాంటిదని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మహిళా బిల్లును వ్యతిరేకించిన కాంగ్రెస్, ఇండియా కూటమి తీరును నిరసిస్తూ హుజురాబాద్ బిజెపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో శనివారం బిజెపి శ్రేణులు నల్ల జెండాలతో ఆందోళన కార్యక్రమం చేపట్టారు. ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొన్న గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ... ప్రజలకు మేలు చేసే ఏ చట్టాన్ని అయిన వ్యతిరేకించడం కాంగ్రెస్ పార్టీ నైజమన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే కాంగ్రెస్ ఓర్వ లేకపోయిందని ఘాటుగా విమర్శించారు. దశాబ్ద కాలంగా పెండింగ్లో ఉన్న మహిళా రిజర్వేషన్ బిల్లుకు కాంగ్రెస్ ఏప్పుడు కూడా సహకరించిన పాపన పోలేదన్నారు. కాంగ్రెస్ మొదటినుంచి మహిళా వ్యతిరేకే అన్నారు. విపక్షాల అసలు స్వరూపం బయటపడిందని, మహిళలకు ద్రోహం చేస్తుంది ఎవరో దీంతో బహిర్గతమైందన్నారు. నారీశక్తికి

పెద్దపీట వేస్తూ, దేశాభివృద్ధిలో మహిళలను భాగస్వామ్యులు చేయాలన్న ప్రధాని మోదీ దృఢ సంకల్పానికి విపక్షాలు మ-రోసారి అడ్డుపడ్డాయన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లును ప్రతిపక్షాలు వ్యతిరేకించి మహిళా వ్యతిరేకత వైఖరిని బహిర్గతం చేసుకున్నయన్నారు. కాంగ్రెస్, ఇండియా కూటమి పార్లమెంటు సాక్షిగా మహిళా హక్కులను కాల రాయడం వారి ద్వంద నీతికి నిదర్శనంగా నిలుస్తుందన్నారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసమే కాంగ్రెస్ ఇండియా కూటమి బిల్లును వ్యతిరేకించాయని తెలిపారు. చారిత్రక బిల్లును అడ్డుకొని కాంగ్రెస్, ఇండియా కూటమి లు చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోయారని ఆయన ఘాటుగా విమర్శించారు. డీలిమిటేషన్, మహిళల 33 శాతం రిజర్వేషన్లకు వ్యతిరేకంగా వ్యవహరించిన కాంగ్రెస్ ను దేశం ఎప్పటికీ క్షమించదని, ముఖ్యంగా మహిళలు కాంగ్రెస్ , ఇండియా కూటమి మహిళల విశ్వాసాన్ని కోల్పోయిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మహిళల విషయంలో మొసలి కన్నీరు కారుస్తున్నారని, అసలు కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఆరూ గ్యారెంటీలతో మహిళలను తీవ్రంగా మోసం చేశారని ఆయన మండిపడ్డారు. తులం బంగారం, ప్రతినెల 2500, కళాశాల విద్యార్థినిలకు స్కూటీలు ఇలా చెప్పుకుంటూ పోతే అనేకం ఉన్నాయని, మహిళలను మోసం చేసిన కాంగ్రెస్ కు , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మహిళల గురించి మాట్లాడే నైతిక హక్కు లేదని ఘాటుగా విమర్శించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, మండల అధ్యక్షులు పారుపల్లి కొండల్ రెడ్డి, కందుగుల సర్పంచ్ ముప్పు మహేష్, జిల్లా కౌన్సిల్ నెంబర్ రావుల వేణు, జిల్లా కార్యవర్గసభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, కౌన్సిలర్లు పంజాల మనోజ్, కొండ ప్రశాంతి, మురళి, కొలుగూరి సుమలత, సుమన్, తూర్పాటి లక్ష్మీదుర్గ, పైళ్ల వెంకట్రెడ్డి, గంగిశెట్టి రాజు, యాంసాని శశిధర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### కరీంనగర్ లో బిజెపి శ్రేణుల నిరసన

మహిళా రిజర్వేషన్ బిల్లు పట్ల కాంగ్రెస్ , ఇండియా కూటమి వ్యవహరించిన తీరును నిరసిస్తూ కరీంనగర్ బీజేపీ శ్రేణులు తెలంగాణ చౌక్ లో నిరసన కార్యక్రమం చేపట్టారు. కాంగ్రెస్, ఇండియా కూటమికి వ్యతిరేకంగా ఈ సందర్భంగా నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కరీంనగర్ మేయర్ కొలగని శ్రీనివాస్, బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి డిప్యూటీ మేయర్ సునీల్ కుమార్ పార్లమెంటులో కాంగ్రెస్, ఇండియా కూటమి మహిళా బిల్లును వ్యతిరేకించిన విధానంపై మండిపడ్డారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పిస్తామంటే హర్షించాల్సిన ప్రతిపక్షాలు అనవసర రాద్ధాంతం చేసి బిల్లును అడ్డుకొని వీగిపోయేలా చేయడం సరికాదన్నారు. మహిళల పట్ల కాంగ్రెస్, ఇండియా కూటమికి ఉన్న చిత్తశుద్ధి ఏంటో ఈ బిల్లు అంశంతో తేటతెల్లమైందన్నారు. కాంగ్రెస్, ఇండియా కూటమి మహిళ లోకానికి తీవ్ర అన్యాయం చేశాయన్నారు. మహిళా బిల్లును వ్యతిరేకించి కాంగ్రెస్, ఇండియా కూటమి చరిత్రలో మహిళా ద్రోహులుగా మిగిలిపోయారని విమర్శించారు. మహిళలను చట్టసభల్లోకి రాకుండా అడ్డుకోవడం కాంగ్రెస్ కే చెల్లిందని ఈ సందర్భంగా వారు ఘాటుగా వ్యాఖ్యానించారు. మహిళా రిజర్వేషన్ బిల్లును వ్యతిరేకించి విపక్షాలు క్షమించరాని తప్పు చేశాయని మండిపడ్డారు. తప్పకుండా శిక్ష అనుభవిస్తాయని, మహిళలకు ఆ పార్టీలు సమాధానం చెప్పాలన్నారు. మరోవైపు మహిళా బిల్లును అడ్డుకోవడం ఘోర పాపమని, పైగా సంబరాలు చేసుకోవడం ఏంటని వారు ప్రశ్నించారు.

# నియోజకవర్గంలో జిల్లా వైద్యాధికారి సుడిగాలి పర్యటన

హుజురాబాద్, ఏప్రిల్ 18 (మనం న్యూస్): జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ శనివారం హుజురాబాద్ నియోజకవర్గం పరిధిలోని చెల్పూర్ , చల్లూరు, వీణవంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, జమ్మికుంట-2 సబ్ సెంటర్, చల్లూరు పల్లె దావకాన ల సుడిగాలి పర్యటన చేపట్టారు. ఈ సందర్శనలో హాజరు రిజిస్టర్, అవుట్ పేషెంట్ రిజిస్టరు, ఎన్ సి డి రిజిస్టర్, ఫార్మసీ స్టోర్స్ , పిల్లల వ్యాధి నిరోధక టీకాలు నిల్వ ఉంచే ఐఎల్ఆర్ ను దాని రోజువారి టెంపరేచర్ రికార్డుల నమోదును పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవుట్ పేషంట్లను పలకరిస్తూ వారికి అందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన స్టాఫ్ ను ఉద్దేశించి మాట్లాడుతూ... పీహెచ్సీ డెలివరీ లను , మాతా శిశు ఆరోగ్య సేవలను ఇంప్రూవ్ చేయాలన్నారు, గర్భవతుల చెకప్స్ , అభా కార్డుల క్రియేషన్ సంఖ్యను పెంచాలన్నారు. 13 సం,,ల వయస్సు పైబడిన వారందరికీ ఆరోగ్య మహిళ హెల్త్ క్యాంపులలో స్క్రీనింగ్ చేసిన అందరిని రీస్క్రీనింగ్ చేస్తూ ఫాలోఅప్ చేయాలన్నారు. ప్రసూతి గది పరిశుభ్రతలను పరిశీలించి అందులో ఉండాల్సిన ప్రోటోకాల్ చార్టులను పరిశీలించారు. చెల్లూరు సబ్ సెంటర్ కన్స్ట్రక్షన్ బిల్డింగ్ ను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ శ్రావణ్ కుమార్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధి కారులు డాక్టర్ తులసి దాస్, డాక్టర్ సుచిత్ర మరియు సంబంధిత వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# ఉద్యోగ విరమణ వయస్సుకే కాని మనస్సుకు కాదు



జమ్మికుంట, ఏప్రిల్ 18 (మనం న్యూస్): ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ అనేది వయస్సుకే కాని మనస్సుకు కాదని, ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక సేవలో ముందుండాలని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ అన్నారు. జమ్మికుంట పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో ఇంగ్లీష్ స్కూల్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహించిన బీనవేన ఐలయ్య ఉద్యోగ విరమణ కార్యక్రమాన్ని శనివారం పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు దామెర సుధాకర్ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథులుగా మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్, ఎంఈఓ హేమలత, వివిధ ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ... సుమారు 32 సంవత్సరాలపాటు ఐలయ్య విద్యార్థుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసి, పాఠశాల అభివృద్ధికి విశేష సేవలు అందించారని కొనియాడారు. సాధారణ కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి ఉన్నత విద్యను సాధించి, అనేక మంది విద్యార్థులకు మార్గదర్శకుడిగా నిలిచారని పేర్కొన్నారు. ఆయన నిష్ఠ, క్రమశిక్షణ, సహృదయత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అభిప్రాయపడ్డారు. ముఖ్య అతిథి మున్సిపల్ చైర్మన్ ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ... ఐలయ్య సేవలు సమాజానికి ఆదర్శప్రాయమని, ఆయన చూపిన మార్గం యువ ఉపాధ్యాయులకు ప్రేరణగా నిలుస్తుందని తెలిపారు. ఎంఈఓ హేమలత మాట్లాడుతూ... ఉద్యోగ విరమణ పొందుతున్న ఐలయ్య బోధనా విధానం, విద్యార్థుల పట్ల ఉన్న అంకితభావాన్ని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐలయ్య ను శాలువా, పూలమాలలు, స్మారక చిహ్నాలతో ఘనంగా సన్మానించారు. పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక నృత్యాలు, పాటలు సభలోని అందరిని అలరించాయి. విద్యార్థులు, సహచర ఉపాధ్యాయులు ఉద్యోగ విరమణ పొందుతున్న ఐలయ్య తో తమ అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ భావోద్వేగానికి లోనయ్యారు. చివరగా ఐలయ్య మాట్లాడుతూ... తన సేవా కాలంలో సహకరించిన సహచరులకు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. పాఠశాల అభివృద్ధి కోసం అందరూ కలసి పనిచేయాలని ఆకాంక్షించారు.

# హైదరాబాద్‌లో నిర్వహించనున్న విద్యా సదస్సును విజయవంతం చేయండి



జమ్మికుంట, ఏప్రిల్ 18 (మనం న్యూస్): తెలంగాణ ప్రోగ్రెస్ టీచర్స్ ఫెడరేషన్ (టిపిటిఎఫ్) ఆధ్వర్యంలో ఈనెల 30న హైదరాబాదులో నిర్వహించనున్న రాష్ట్ర విద్యా సదస్సును విజయవంతం చేయాలని టిపిటిఎఫ్ జమ్మికుంట అధ్యక్షులు కొండపాక తిరుపతి పిలుపునిచ్చారు. జమ్మికుంట మండల కేంద్రంలో శనివారం విద్యా సదస్సుకు సంబంధించిన కరపత్రాలు, పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ... రాష్ట్రస్థాయి విద్య సదస్సు ఏప్రిల్ 30న హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

"సమరశీలతత్వాన్ని చాటుకుందాం -- విద్యా సమానత్వం సాధిద్దాం" అనే నినాదంతో ఈ సదస్సు జరుగుతుందని తెలిపారు. విద్యారంగ సమస్యలతో పాటు సామాజిక సమస్యల పరిష్కారం కోసం ఉపాధ్యాయులు నిరంతరం పోరాటాలు చేస్తున్నారని అన్నారు. ప్రతి ఒక్కరికీ నాణ్యమైన, ఉచిత, సమాన విద్య అందించడం ప్రభుత్వ బాధ్యత అని, "కామన్ స్కూల్ విధానం" అమలు చేయాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. విద్యా హక్కుల సాధన కోసం సమగ్ర ఉద్యమాన్ని నిర్మించడమే టిపిటిఎఫ్ లక్ష్యమని తెలిపారు. ఈ రాష్ట్ర విద్యా సదస్సుకు ముఖ్య అతిథిగా డాక్టర్ కె. నవీన్ నికోల ఐఏఎస్, గౌరవ అతిథిగా ప్రొఫెసర్ కోదండరాం హాజరవుతున్నట్లు చెప్పారు. జాతీయ విద్యా విధానం, సామాజిక న్యాయం పై ప్రొఫెసర్ హరగోపాల్, తెలంగాణలో విద్యా అసమానతలపై ప్రొఫెసర్ కాసిం, అంతర్జాతీయ రాజకీయాలపై శ్రీనివాస్ తదితరులు ప్రసంగిస్తారని తెలిపారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కోడిగూటి తిరుపతి, జిల్లా ఉపాధ్యక్షులు మద్రి అవినాష్, జమ్మికుంట మండల జనరల్ సెక్రటరీ పాక కుమారస్వామి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు తదితరలు పాల్గొన్నారు.

# భూకబ్జా చేసి బెదిరింపులు..బాధితుల ఆవేదన



కాసిపేట, ఏప్రిల్ 18(మనంన్యూస్)భూకబ్జా చేసి,యిదేమని అడిగితే బెదిరింపులు, దాడులకు పాల్పడుతున్నారని బాధిత కుటుంబం ఆవేదన వ్యక్తం చేశారు.శనివారం కాసిపేట మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో, పెద్దనపల్లి (రైల్వే స్టేషన్) గ్రామానికి చెందిన పుత్తూరి వేణుగోపాల్,మధు, వెన్నెల, సుజాత,వరలక్ష్మి లు మాట్లాడుతూ, పెద్దనపల్లి శివారు 5/399 లో ఉన్న 3.10 ఎకరాల భూమి ఏళ్లుగా సాగు చేసుకుంటున్నామని తెలిపారు. అయితే అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు భూ కబ్జా చేసుకుని అక్రమంగా చేపట్టారని, ఒకే ఇంటి నంబర్ తో మూడు ఇల్లు నిర్మించుకున్నారని అన్నారు. యిది అన్యాయమని అడిగితే బెదిరింపులకు, భౌతిక దాడులకు పడుతున్నారని, వారితో మాకు ప్రాణ భయం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారులు స్పందించి అక్రమదారుల నుండి భూమి మాకు అప్పగించాలని, అక్రమ నిర్మాణాలను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులు వేడుకుంటున్నారు.

# పంచాయతీ కార్యదర్శుల సంఘం డైరీ ఆవిష్కరణ



సారంగాపూర్ ఏప్రిల్ 18(మనం న్యూస్):జగిత్యాల జిల్లా సారంగాపూర్ మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జగిత్యాల జిల్లా పంచాయతీ కార్యదర్శుల సంఘం డైరీ ఆవిష్కరణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సలీం పాల్గొని, మండలంలోని అన్ని గ్రామాల సర్పంచ్‌ల చేతుల మీదుగా డైరీని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పంచాయతీ వ్యవస్థ బలోపేతానికి కార్యదర్శులు, సర్పంచ్‌లు సమన్వయంతో పనిచేయడం అవసరమని పేర్కొన్నారు. అలాగే ఈ డైరీ రోజువారీ పరిపాలన పనుల నిర్వహణలో, ప్రభుత్వ పథకాల అమలులో మార్గదర్శకంగా ఉపయోగపడుతుందని తెలిపారు. గ్రామాభివృద్ధికి అందరూ కలిసికట్టుగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# నిరంతరం ప్రజాసేవలో నిమగ్నమైన సర్పంచ్



కోరుట్ల ఏప్రిల్ 18 (మనం న్యూస్) : ప్రజల ఆశీర్వాదంతో భారీ మెజారిటీతో గెలుపొందిన సిరికొండ గ్రామ సర్పంచ్ గ్రామంలో నెలకొన్న సమస్యలన్నింటిని ఒక్కొక్కటిగా ప్రణాళిక ప్రకారం పూర్తి చేస్తూ ప్రజలకు ఆదర్శంగా నిలుస్తున్నాడు. పదవి లేకున్నా కరోనా కష్టకాలంలో అనేకమందికి సేవలందించిన ముదాం రవి ఇప్పుడు అధికారికంగా గ్రామానికి సంబంధించిన అనేక సమస్యలను తీరుస్తూ ప్రజలకు చేరువవుతున్నాడు. అనేక ఇల్లుగా గ్రామంలోని రెండు బస్టాండ్ లు నిరుపయోగంగా మారడంతో వాటిని సుందరీ కరణ చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చాడు. బస్టాండ్ సమీపంలోని ఖాళీ స్థలాన్ని యువతకు ఆటస్థలంగా మలచి వారికి అండగా నిలిచాడు. శనివారం అంగన్వాడి కేంద్రంలో, ఉర్దూ మీడియం పాఠశాలలో బోరు పనిచేయకపోవడంతో విద్యుత్ అధికారులచే బోరు మరమ్మత్తులు చేపించామని సర్పంచ్ రవి పేర్కొన్నారు.

# ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

ఓదెల ఏప్రిల్ 18,(మనం న్యూస్): అరైవ్ ఆలైవ్ కార్యక్రమంలో భాగంగా పొత్కపల్లి లో హెల్మెట్ లేకుండా,త్రిబుల్ రైడింగ్,మైనర్ డ్రైవింగ్ చేస్తూ పట్టుబడిన వాహనదారులకు పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ కౌన్సిలింగ్ నిర్వహించారు.ఈ సందర్భంగా పొత్కపల్లి ఎస్ఐ దీకొండ రమేష్ మాట్లాడుతూ....రోజు రోజుకు పెరుగుతున్న వాహనాల సంఖ్యకు అనుగుణంగా ప్రజలు మరింత జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. వేగం నియంత్రణ,మద్యం సేవించి వాహనం నడపక పోవడం,ట్రాఫిక్ సిగ్నల్స్ పాటించడం వంటి అంశాలు అత్యంత కీలకమన్నారు. అధిక వేగంతో వాహనాలు నడపకుండా వేగ నియంత్రణ పాటించాలని,వాహనం నడుపుతున్న సమయంలో మొబైల్ ఫోన్ వినియోగించకూడదని తెలిపారు.ట్రాఫిక్ సిగ్నల్స్‌ను పాటిస్తూ వాహనాలు నడపడం ప్రతీ పౌరుడి కర్తవ్యమన్నారు.అరైవ్ అలైవ్ కార్యక్రమం ద్వారా రోడ్డు భద్రతపై ప్రజల్లో అవగాహన పెంచి,రోడ్డు ప్రమాదాలను తగ్గించడమే ప్రధాన లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది రాము, శివశంకర్ ప్రశాంత్ లు పాల్గొన్నారు.



# ఒలింపియాడ్ పోటీ పరీక్షల్లో భీమారం విద్యార్థిని ప్రభంజనం



భీమారం ఏప్రిల్ 18(మనం న్యూస్ )2025-26 విద్యాసంవత్సరంలో ఈ-అభ్యాస్ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 1000 స్కూల్స్ మధ్య వివిధ స్థాయిల్లో నిర్వహించిన విభిన్న ఒలింపియాడ్ పరీక్షల్లో,30 మంది విద్యార్థులు ర్యాంక్ సాధించగా మంచిర్యాల మిమ్స్ లో చదువుతున్న భీమారం గ్రామానికి చెందిన గర్రెపెల్లి. సత్యనారాయణ కూతురు భవ్య శ్రీ 3వ ర్యాంకు సాధించి ప్రభంజనం సృష్టించింది. ఈ సందర్భంగా హైదరాబాదులోని భారతీయ విద్యాభవన్ ఆడిటోరియంలో జరిగిన"12వ అభ్యాసోత్సవ్" వేడుకల్లో, ర్యాంక్ సాధించిన విజేతకు అవార్డ్ అందజేసారు. స్టేట్ 3వ ర్యాంక్ సాధించిన భవ్యశ్రీ (కేసీసీఎమ్ ) విద్యార్థినిని మిమ్స్ విద్యాసంస్థల యాజమాన్యం అలాగే భీమారం గ్రామ ప్రజలు తండ్రి ప్రోత్సాహంతో, భవిష్యత్ లో, గొప్ప స్థాయిలో, ఉండాలని,అభినందించారు.

# జాతీయ స్థాయిలో మరోసారి మెరిసిన "కృష్ణవేణి




రామగిరి ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): శుక్రవారం రోజున హైదరాబాద్ లోని నోవాటెల్ హోటల్ లో జరిగిన లీడ్ సంస్థ వారు నిర్వహించిన శిక్ష్యా అవార్డ్స్ కార్యక్రమంలో జాతీయ స్థాయిలో 3500 ల పాఠశాలల నుండి ముందజలో గల 300 ల పాఠశాలలకు ఈ కార్యక్రమం ఏర్పాటు చేయగా అందులో రామగిరి మండలంలోని కల్వచర్ల గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ పినాకిల్ ప్లస్ విభాగంలో జాతీయ స్థాయిలో రెండో స్థానమును కైవసం చేసుకుంది. మొదటి మూడు స్థానాల కోసం తమిళనాడు , తెలంగాణ మరియు కేరళ స్టేట్స్ కి చెందిన పాఠశాలలు పోటీపాటగా తెలంగాణ నుండి కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ద్వితీయా స్థానంలో నిలవడం విశేషం. ఈ కార్యక్రమంలో లీడ్ సిఈఒ అండ్ ఫౌండర్ సుమిత్ మెహతా, అకాడమిక్ హెడ్ లోలక్ బేబీ, సౌత్ ఇండియా మార్కెటింగ్ హెడ్ శ్రీకాంత్ చేతుల మీదుగా పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి, ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ లు అవార్డులు అందుకోవడం జరిగింది. ఈ కార్యక్రమం ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ మాకు ఈ అవార్డ్స్ రావడానికి కృషి చేసిన ప్రతి ఒక్క ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు మరియు సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు.

# సమయపాలన పాటించని వ్యవసాయ అధికారిని

**-రైతులకు అందని సలహాలు సూచనలు**

**-ఇబ్బందులు పడుతున్న రైతులు**



భీమిని ఏప్రిల్ 18 మనం న్యూస్ : భీమిని మండలంలో వ్యవసాయ అధికారినిగా విధులు నిర్వహిస్తున్న యమునాదురుగా సమయపాలన పాటించకుండా. విధులను యదేచ్చగా విస్మరిస్తూ ఇష్టారీతిన వ్యవహరిస్తూన్న తీరు విమర్శలకు తావిస్తోంది. రైతులు తమ సమస్యలను విన్నవించుకోవటం కోసం కార్యాలయానికి వెళ్తే కార్యాలయంలో ఎప్పుడు ఖాళీ కూర్చునే దర్శనమిస్తోంది దీంతో రైతులు నిరాశతో వెలుగు తిరుగుతూ అధికారిని సక్రమంగా విధులు నిర్వహించడం లేదని వాపోతున్నారు. రైతులకు ఆధునిక వ్యవసాయ విధానంపై అవగాహన కలిగించాల్సిన అధికారిని ఒకనాడు కూడా గ్రామాల్లో కనిపించడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు. నవమాత్రంగా అవగాహన కల్పించినట్లు ఫోటోలు పెడుతూ అధికారులను తప్పుదోవ పట్టిస్తూన్నట్లు తెలుస్తోంది. ఉదయం 10 గంటలకు కార్యాలయంలో ఉండాల్సిన అధికారిని 11:40 అయిన కార్యాలయానికి రావడం లేదు కార్యాలయానికి వచ్చిన రైతులు అధికారులకు ఫోన్ చేసి అడిగితే నేను విగాములో ఉన్నాను మరోచోట రైతులతో మాట్లాడుతున్నానని చెప్తున్నట్లు రైతులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా గ్లైపోసిట్ పత్తి విత్తనాలు గ్లైఫోసిస్ ద్రావణం వినియోగంపై అవగాహన కల్పించి రైతులు వాటిని వినియోగించకుండా చూడాల్సిన బాధ్యత ఉన్నప్పటికీ ఇవేవీ రైతులకు తెలియపరచడం లేదని రైతులు అంటున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు ఈ విషయంపై దృష్టి సారించి సక్రమంగా విధులకు హాజరయ్యేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# ఉద్యోగులకు క్వార్టర్ల కేటాయింపు కొరకు కౌన్సిలింగ్



రామగిరి ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ): రామగుండం-3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్ ఆదేశాల మేరకు రామగుండం-3, అడ్రియాల ప్రాజెక్టు ఏరియాలలో విధులు నిర్వహిస్తున్న ఉద్యోగులకు సెంటినరీ కాలనీలో గల క్వార్టర్ల కేటాయింపు కొరకు శనివారం నాడు సెక్యూరిటీ కార్యాలయ ఆవరణలో క్వార్టర్ల కేటాయింపు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగింది. మొత్తము 193 ఖాళీ క్వార్టర్లు ఉండగా, ఫ్రెష్ అలాట్మెంట్, చేంజ్ ఆఫ్ క్వార్టర్ల కొరకు 48 మంది ఉద్యోగులు దరఖాస్తు చేసుకోగా, 08 మంది ఉద్యోగులు హాజరై, 07 మంది క్వార్టర్లను ఎంపిక చేసుకున్నారు. వారికి త్వరలోనే క్వార్టర్ల కేటాయింపు పత్రాలు ఇస్తామని ఇంచార్జ్ ఎస్వోటు జియం బి.వి. సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాల నాయకులు యం. రామచంద్ర రెడ్డి, సత్రం సమ్మయ్య, సివిల్ డిజియం రాజేంద్ర కుమార్, ఇంచార్జ్ పర్సనల్ విభాగాధిపతి వి.సునీల్ ప్రసాద్ ఎస్టేట్స్ అధికారి ఎస్.శ్యామల, క్వార్టర్ల విభాగం సిబ్బంది రమ్య రెడ్డి, దాసు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పోషణ్ పక్వాడ్‌లో భాగంగా పోషకాహారంపై అవగాహన





మెట్ పల్లి ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ) ఐసిడిఎస్ మెట్ పల్లి ప్రాజెక్టు పరిధిలో పోషణ్ పక్వాడ్ కార్యక్రమం చేపట్టగా. ఈ కార్యక్ర మం లో భాగంగా శనివారం పట్ట ణంలోని 13వ వార్డులో గల 7వ నెంబర్ అంగన్వాడి సెంటర్ లొ. అంగన్వాడికి వచ్చే పిల్లలకు, వారి తల్లులకు పోషణ్ పక్వాడ్ పోషకా హారం పై సిడిపిఓ మనెమ్మ అవగా హన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొదటి సంవ త్సరం నుండే తల్లితండ్రులు పిల్లల ఎదుగుదలపై (పిల్లల పోషణ, ఆరో గ్యం, మెదడు అభివృద్ధి) తదితర అంశాలపై శ్రద్ధ వహించాలన్నారు. స్థానిక వస్తువు లతో బొమ్మలు తయారు చేసి పిల్లలకు ఆటల ద్వారా విద్యను అందించాలని అంగన్వాడీ టీచర్ కు సూచించారు. స్థానికంగా దొరికే పండ్లు, కూరగాయలు ఆహారంలో భాగం చేయాలని జంక్ ఫుడ్ కు పిల్లలను దూరంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రతిభ, అంగన్వాడి టీచర్ డి వనజ, అంగన్వాడికి వచ్చే పిల్లలు, వారి తల్లులు తదితరులున్నారు.

# చలివేంద్రం ప్రారంభం

జైపూర్ ,ఏప్రిల్: 18 (మనం న్యూస్):జైపూర్ మండలంలోని కుందారంలో తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ఎదురుగా ఉన్న మీసేవ కేంద్రం వద్ద సర్పంచ్ కుక్కల వినోద కిష్టయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శనివారం అడిషనల్ కలెక్టర్ పి. చంద్రయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామ పరిసరాలను పరిశీలించిన ఆయన, అనంతరం బ్యాంకుకు వచ్చిన గ్రామస్తులతో ముఖాముఖి చర్చించి రైతు రుణమాఫీ, క్రాప్ లోన్లు, రైతు భరోసా అందుతున్న తీరుపై ఆరా తీశారు. గ్రామంలో సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని కోరగా, పి.ఎమ్.ఈ.జి.పి లోన్ల మంజూరులో జరుగుతున్న ఆలస్యం గురించి స్థానిక నాయకుడు ఉప్పుమల్ల రవి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు; దీనిపై కలెక్టర్ స్పందిస్తూ బడ్జెట్ లభ్యతను బట్టి అర్హులకు రుణాలు అందుతాయని తెలిపారు. వేసవిలో ప్రజల దాహం తీర్చడానికి సర్పంచ్ తీసుకున్న ఈ చొరవను అభినందించిన అడిషనల్ కలెక్టర్, అనంతరం ఉపాధి హామీ పనులను సందర్శించి కూలీల వేతన వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి డి. వెంకటేశ్వరరావు, ఎంపీడీఓ సత్యనారాయణ, ఎంపీఓ శ్రీపతి బాపురావు, స్థానిక ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ధర్మమే శక్తి..ఐక్యతే భవిష్యత్





తాండూర్ ఏప్రిల్ 18 (మనం న్యూస్) : సమాజ శ్రేయస్సు కోసం హిందువులంతా ఐక్యతతో ముందుకు సాగాలని, సనాతన ధర్మాన్ని ఆచరిస్తూ భక్తి మార్గంలో నడవాలని ఆదిలాబాద్ శ్రీరామచంద్ర గోపాలకృష్ణ మఠం మఠాధిపతి యోగానంద సరస్వతి పిలుపునిచ్చారు. శనివారం తాండూర్‌లోని సుమంగళి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన హిందూ సమ్మేళనం భక్తి ఉత్సాహంతో, ఆధ్యాత్మిక వాతావరణంలో ఘనంగా జరిగింది. "ధర్మాన్ని కాపాడితే ధర్మమే మనల్ని కాపాడుతుంది" అని పేర్కొంటూ, సనాతన సంప్రదాయాలు మన సంస్కృతికి మూలస్తంభాలని చెప్పారు. హిందూ ధర్మం కేవలం మతం కాదని, అది మన జీవన విధానమని, ప్రతి ఒక్కరూ దాన్ని ఆచరించి సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పాలని సూచించారు. హైందవ ధర్మ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ భక్తి, సేవా భావంతో కృషి చేయాలని, యువత ధర్మ మార్గంలో నడిస్తే దేశానికి గొప్ప భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కార్యక్రమానికి ముందు తాండూర్ బస్టాండ్ హనుమాన్ ఆలయం నుంచి భారీ బైక్ ర్యాలీ నిర్వహించి, ఐక్యత నినాదాలతో, భక్తి గీతాలతో ఊరేగింపుగా సుమంగళి ఫంక్షన్ హాల్‌కు చేరుకున్నారు. మహిళలు హనుమాన్ చాలీసా పారాయణం చేసి, భక్తి భావాన్ని వ్యక్తపరిచారు. విద్యార్థులు శాస్త్రీయ నృత్యాలతో సంస్కృతి గొప్పతనాన్ని చాటారు. యోగానంద సరస్వతికి పూర్ణకుంభ స్వాగతం పలికారు. సమావేశం అనంతరం ఐబీ సెంటర్‌లో అన్నదానం నిర్వహించి, సేవా భావాన్ని చాటారు. ఈ కార్యక్రమంలో మంచిర్యాల సహప్రాంత సద్భావన ప్రముఖ్ గోనె భూమయ్య, కార్యవాహిక పొన్నవేని లక్ష్మి, హిందూ సమ్మేళన సమితి సభ్యులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛాయుత వాతావరణమైన అంగన్వాడి కేంద్రాలకి పిల్లలని పంపించండి



బిర్పూర్ ఏప్రిల్ 18( మనం న్యూస్ ):స్వేచ్ఛాయుత వాతావరణమైన అంగన్వాడి కేంద్రాలకి పిల్లలని పంపించి ప్రాథమిక విద్యను పునాది వేసుకోవాలి అని ఐ సి డి ఎస్ సూపర్వైజర్ శైలజ అన్నారు. శనివారం బీర్పూర్ సెక్టర్ పరిధిలోని నర్సింహులపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఐ సి డి ఎస్ సూపర్వైజర్ శైలజ ఆధ్వర్యంలో పోషణ పక్వాడ్ ప్రోగ్రాంను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ శైలజ మాట్లాడుతూ తల్లి బిడ్డల సంరక్షణ కుటుంబ సభ్యుల ప్రాముఖ్యతను వివరిస్తూ పిల్లల యొక్క శారీరక, మానసిక, భాషాభివృద్ధి పెరుగుదల కూడా ఐదు సంవత్సరంల వయసులోనే ఉంటుంది కావున పిల్లలని స్వేచ్ఛాయుత వాతావరణమైన అంగన్వాడి కేంద్రాలకి పంపించి వారి యొక్క ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరు పాటుపడాలని అన్నారు.అంగన్వాడి కేంద్రాల ద్వారా పూర్వ ప్రాథమిక విద్య పిల్లల యొక్క భవిష్యత్తుకు నాంది అని ఇంటికి పునాది ఎలా ముఖ్యమో ప్రతి ఐదు సంవత్సరముల లోపు పిల్లలకి అంగన్వాడి కేంద్రం అంత ముఖ్యమైనది అని అన్నారు. ఆటపాటల ద్వారా విద్యను అందించడం ద్వారా సరైన పోషణ పోషకాహారము తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలపై అవగాహనాన కల్పించారు . ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సృజన సుశీన్, ఉప సర్పంచ్ గంగాధరి మల్లేష్, వార్డు సభ్యులు,ఏఎన్ఎం లక్ష్మి, ఆశ వం-ర్కర్లు, అంగన్వాడీ టీచర్లు లక్ష్మీ, స్వప్న,కళావతి, విజయలక్ష్మి, రాజ్యలక్ష్మి, ఆయాలు, తల్లులు, పిల్లలు ఇతర గ్రామ పెద్దలుతదితరులు పాల్గొన్నారు.

## జేఏసీ పిలుపుమేరకు సమ్మెలో పాల్గొనండి

మంథని ఏప్రిల్18 (మనం న్యూస్) జెఏసి పిలుపుమేరకు ఆర్టీసీ ఉద్యోగులు సమ్మెలో పాల్గొని ముందుకు సాగాలని రాష్ట్ర జెఏస్ వైస్ చైర్మన్ థామస్ రెడ్డి పిలుపునిచ్చారు. సమ్మె సన్నాహాకల్లో భాగంగా శనివారం థామస్ రెడ్డి మంతెన డిపోను సందర్శించారు. ఈ సందర్భంగా తామసిరెడ్డిని స్థానిక జేఏసీ నాయకులు శాలువలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమ్మె ఆఖరి వరకు కార్మికులు ముందుండాలని ఆయన కార్మికులను ఉ త్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా జేఏసీ చైర్మన్ ఎంపీరెడ్డి, జిల్లా టీఎంయూ అధ్యక్షులు శంకర్ రెడ్డి, జిల్లా జేఏసీ కో కన్వీనర్ కొమ్మ కొమురయ్య యాదవ్,మంథని డిపో జెఏసి చైర్మన్ కేకేరెడ్డి, వైస్ చైర్మన్ ఐలయ్య, ఖాదర్,ఇతర కమిటీ సభ్యులు,కార్మికులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లను అడ్డుకోవడం అత్యంత దుర్మార్గం



ఇల్లందకుంట, ఏప్రిల్ 18 (మనం న్యూస్): కాంగ్రెస్ పార్టీ మహిళా రిజర్వేషన్లను అడ్డుకోవడం అత్యంత దుర్మార్గమని భారతీయ జనతా పార్టీ ఇల్లందకుంట మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి అన్నారు. ఇల్లందకుంట మండల కేంద్రంలో శనివారం కాంగ్రెస్ పార్టీ కి వ్యతిరేకంగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి మాట్లాడుతూ... దేశ చరిత్రలో మహిళా సాధికారత కోసం కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం తీసుకువచ్చిన 131వ రాజ్యాంగ సవరణ బిల్లును లోక్‌సభలో కాంగ్రెస్ పార్టీ వ్యతిరేకించడం ఆ పార్టీ మహిళా వ్యతిరేక ధోరణికి పరాకాష్ట అని అన్నారు. దశాబ్దాలుగా పెండింగ్‌లో ఉన్న మహిళా రిజర్వేషన్లకు మోక్షం లభిస్తున్న తరుణంలో, కేవలం రాజకీయ లబ్ధి కోసం కాంగ్రెస్ అడ్డుతగలడం దేశంలోని కోట్లాది మంది మహిళల ఆకాంక్షలను అవమానించడమేనని అన్నారు. నియోజకవర్గాల పునర్విభజన ద్వారా చట్టసభలో మహిళల ప్రాతినిధ్యాన్ని పెంచే చారిత్రక అవకాశాన్ని కాంగ్రెస్ కాలరాసిందని మండిపడ్డారు. బయట మహాళా హక్కుల గురించి మాట్లాడుతూ పార్లమెంటులో బిల్లును అడ్డుకోవడం వారి ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు. మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు దక్కకుండా చేస్తూ దేశ పరిపాలనలో వారి భాగస్వామ్యాన్ని అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో మహిళా లోకం తగిన బుద్ధి చెప్పేందుకు సిద్ధంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధానకార్యదర్శి గుత్తికొండ రాంబాబు, కొత్త శ్రీనివాస్, ఇంగ్లే ప్రభాకర్, కంకణాల సురేందర్ రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షులు గుడికందుల పావని, చిట్ల పావని, చింతల ఐలయ్య, వివిధ మోర్చాల మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళా వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీకి గుణపాఠం తప్పదు

శంకరపట్నం ఏప్రిల్ 18 ( మనం న్యూస్) : మహిళా వ్యతిరేకి కాంగ్రెస్ పార్టీకి రాబోయే రోజుల్లో దేశ మహిళలు తగిన గుణపాఠం చెప్తారని, మహిళా మోర్చా నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శంకరపట్నం మండల కేంద్రంలో బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు చెర్ల అనిత ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ సమాజంలో మహిళలు సగ భాగం అంటుంటే వారికి చట్టసభలలో 33శాతం రిజర్వేషన్ కొసం బిజెపి పార్టీ పార్లమెంటులో బిల్లు ప్రవేశ పెడితే దానికి వ్యతిరేకంగా కాంగ్రెస్ పార్టీ ఓటు వేసి, వీగిపోయేలా చేసిందని, దీనిని బట్టి కాంగ్రెస్ పార్టీకి మహిళల పట్ల ఉన్న చిత్త శుద్దిని తెలియజేస్తుందని, రాబోయే రోజుల్లో దేశ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెప్తారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు, వెన్న మల్లేష్ ,మోరె స్వరూప, గద్దపాక ఉపసర్పంచ్ జంగా జైపాల్, జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకట్ రెడ్డి, బిజెపి మండల అధ్యక్షులు ఎనుగుల అనిల్, జిల్లా అధికార ప్రతినిధి అలివేలు సమ్మిరెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దండు కొమురయ్య, నాయకులు దొంగల రాములు, దాసారపు నరెదర్, కొయ్యడ అశోక్, రాసమల్ల శ్రీనివాస్, నిమ్మశెట్టి సంపత్, బొజ్జ సాయిప్రకాష్, రెమిడి రాజిరెడ్డి, కనకం కుమార్, చెర్ల శ్రీనివాస్, కాంతల రాజిరెడ్డి, బిజిలి సారయ్య, వీరార్జున్, రాజిరెడ్డి, బొంతల రవి, రాసమల్ల అనుష, మోరె సమ్మయ్య తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలో పోషన్ పక్వాడ



రామడుగు ఏప్రిల్ 18 ( మనం న్యూస్) : రామడుగు మండలం లక్ష్మీపూర్ గ్రామం అంగన్వాడి కేంద్రంలో సర్పంచి ద్యావ అనంతరెడ్డి అధ్యక్షతన పోషణ్ పక్వాడ ప్రోగ్రాం నిర్వహించారు. ఈ ప్రోగ్రాంకు ముఖ్య అతిథిగా జిల్లా సంక్షేమ అధికారి యం . సరస్వతి హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లులకు పిల్లలకు పోషకాహారం ప్రాముఖ్యత గురించి వివరించారు. పిల్లల యొక్క మెదడు అభివృద్ధి గురించి తల్లులకు అవగాహన కల్పించారు. పిల్లలకు అన్నం తినిపించేటప్పుడు సెల్ ఫోన్ వాడకం ఉండకూడదు. పిల్లలకు బయట ఫుడ్డు కాకుండా ఇంట్లో తల్లి నాణ్యమైన ఆహార పదార్థాలతో మంచి ఫుడ్ తయారు చేసి పెట్టవలసిందిగా చెప్పడం జరిగింది, మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలందరినీ ప్రైవేటు స్కూల్కు కాకుండా తప్పకుండా అంగన్వాడికి పంపించాలని తల్లులకు తెలిపారు. ప్రతి కుటుంబంలో మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం మొత్తం ఆరోగ్యశీగా ఉంటుందని అన్నారు. బాల్య వివాహాల గురించి తల్లులకు అవగాహన కల్పించడం జరిగింది. పిల్లలకు జంక్ ఫుడ్ లాంటివి అలవాటు చేయకూడదు, ప్రతి ఒక్కరూ మంచి పోషకాహారం తీసుకొని అందరూ ఆరోగ్యంగా ఉండాలని తల్లులందరికీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రీ స్కూల్ పిల్లలకు యూనిఫామ్ అందించడం జరిగింది. పిల్లలకు అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిడిపిఓ నర్సింగరాణి , ఎంపీడీవో రాజేశ్వరి , సూపర్వైజర్ రేణుక, ఉప సర్పంచ్ కట్ల రజిత, సెక్రటరీ రాజశేఖర్, స్కూల్ టీచర్స్, వార్డు మెంబర్స్, అంగన్వాడీ టీచర్లు మోహనమ్మ, సరోజ, గ్రూపు మహిళలు, తల్లులు పిల్లలు పాల్గొన్నారు.

# హిందూ సమ్మేళనాన్ని విజయవంతం చేయండి

ఇల్లందకుంట, ఏప్రిల్ 18 (మనం న్యూస్): అపర అయోధ్య పేరొందిన ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రాంగణంలోని గరుడ చౌరస్తాలో ఈనెల 28న జరిగే హిందూ సమ్మేళనాన్ని పార్టీలకతీతంగా విజయవంతం చేయాలని హిందూ సమ్మేళన మండల కోఆర్డినేటర్ కంకణాల సురేందర్ రెడ్డి హిందూ బంధువులకు, భక్తులకు, హనుమాన్ స్వాములకు వివిధ క్షేత్రాల ఆధ్యాత్మికవేత్తలకు, మేధావులకు పిలుపునిచ్చారు. ఇల్లందకుంట మండల కేంద్రంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ఆవరణలో శనివారం గ్రామ సర్పంచ్ దార సురేష్ తో కలిసి హిందూ సమ్మేళన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... వివిధ రాజకీయ పార్టీలోని హిందూ బంధువులు ప్రతి ఒక్కరూ పాల్గొనాలని కోరారు. ఇల్లందకుంట మండల కేంద్రంలోని మూడు ఉప మండలాలు ఇల్లందకుంట, సిరిసేడు, బూజునూరు లలోని గ్రామాలు శ్రీరాములపల్లి, కనగర్తి, లక్ష్మాజిపల్లి, మల్యాల, వాగొడ్డు రామన్నపల్లి, పాతర్లపల్లి, భోగంపాడు, మర్రివానిపల్లి, సీతంపేట, గడ్డివానిపల్లి లలోని హిందూ బంధువులు వివిధ క్షేత్రా ఆధ్యాత్మికవేత్తలు హనుమాన్ స్వాములు తదితరులు తప్పక పాల్గొనాలని కోరారు. హిందువులు అందరూ సంఘటితమైతే ఏదైనా సాధించవచ్చు అని నిరూపించేందుకు సమావేశం ఏర్పాటు చేయడమైందని హిందూ ధర్మ రక్షణ కొరకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని హిందూ ధర్మ పరిరక్షణ ప్రతి హిందూ బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.




# మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక జీవో నెంబర్ 57, 58 నిబంధన ప్రకారమే జరగాలి

**-మెట్ పల్లి మున్సిపల్ లొ కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక నకిలీ పత్రాల కలకలం?**

**-అధికారులు ఏ రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిబంధనల ప్రకారమే స్క్రూటీనీ జరపాలని పట్టణ ప్రజ లు డిమాండ్ చేస్తున్నారు**

మెట్ పల్లి ఏప్రిల్ 18 ( మనం న్యూస్ ) మున్సిపల్ కొ-ఆప్షన్ సభ్యు ల ఎన్నిక జీవో నెంబర్ 57, 58 ప్ర కారమే జరగాలని. మెట్ పల్లి మున్సిపల్ కోఆప్షన్ సభ్యుల ఎన్నికకు కొందరు సమర్పించిన దరఖాస్తులలో నకిలీ పత్రాలు ఉన్నాయని పట్టణ ప్రజలంటు న్నారు. అధికారులు ఏ రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా నిబంధనలో ప్రకారమే స్క్రూటీని జరపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. రాష్ట్ర మున్సిపల్ పరిపాలన విభాగం ఆదేశాల మేరకు మెట్‌పల్లి మున్సిపాలిటీల్ లొ కో-ఆప్షన్ సభ్యుల ఎంపిక ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఇప్పటికే అందిన దరఖాస్తులను పరిశీలించే ( స్కూటీని ) ప్రక్రియను అధికారు లు చేపట్టారు. అయితే, ఈ ప్రక్రియ లో పారదర్శకత లోపించిందని, రా జకీయ పైరవీలు మిన్నంటాయని పట్టణ ప్రజల నుండి తీవ్ర అభ్యం తరాలు వ్యక్తమవుతున్నాయి. జీవో నెం. 57 మరియు 58 లోని నిబంధనలను తూచా తప్పకుండా అమలు చేయాలని స్థానిక ప్రజలు, మరియు మేధావులు కోరుతున్నా రు. పట్టణంలో వినిపిస్తున్న కథనా ల ప్రకారం కొందరు అభ్యర్థులు మైనారిటీ కోటాలో సభ్యత్వం పొం దేందుకు అడ్డదారులు తొక్కుతు న్నట్లు తెలుస్తోందని పట్టణ ప్రజ లంటున్నారు. కొందరు చర్చి నిర్వా హకుల ద్వారా అనధికారికంగా డూప్లికేట్ మైనారిటీ సర్టిఫికెట్లు సృష్టించి. వాటి ఆధారంగా నోటరీ అఫిడవిట్లు దాఖలు చేసినట్లు ప్రజ లరోపిస్తున్నారు. చట్టపరంగా తహ శీల్దార్ కార్యాలయం (మీ-సేవ) ద్వారా ఇచ్చే కమ్యూనిటీ సర్టిఫికెట్ మాత్రమే ప్రామాణికం కావాల్సి ఉండగా, ఇలాంటి ప్రైవేట్ ధృవీ కరణ పత్రాలతో అధికారులను తప్పుదోవ పట్టించే ప్రయత్నం జ రుగుతోందని స్థానికులు మండి పడుతున్నారు. అర్హత లేని అభ్య ర్థుల దరఖాస్తులను స్క్రూటీనీలో తిరస్కరించకుండా ఉండేందుకు భారీ స్థాయిలో రాజకీయ ఒత్తిళ్లు వస్తున్నట్లు పట్టణంలో ప్రచారం జరుగుతోంది. ప్రజా ప్రతినిధులతో సమానంగా మున్సిపల్ కౌన్సిల్ నిర్ణయాల్లో భాగస్వాములయ్యే ఈ సభ్యుల ఎంపిక కేవలం రాజకీయ సిఫార్సులతో కాకుండా, చట్టం నిర్దేశించిన అర్హతలతో జరగాలని ప్రజలు స్పష్టం చేస్తున్నారు. స్క్రూటీనీ సమయంలో అధికా రులు ఎటువంటి ఒత్తిళ్లకు తలొ గ్గకుండా, అర్హుల జాబితాను మా త్రమే కౌన్సిల్ ముందు ఉ ంచాలని పట్టణవాసులు కోరుతున్నారు. మైనారిటీ అభ్యర్థుల విషయంలో కేవలం ప్రైవేట్ సంస్థలు ఇచ్చే ప త్రాలను కాకుండా, ప్రభుత్వం (మీ -సేవ) ద్వారా జారీ చేసిన కుల/మ త ధృవీకరణ పత్రాలనే ప్రామాణి కంగా తీసుకోవాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. స్టాండింగ్ కౌన్సిల్ గా పనిచేసిన అడ్వకేట్ల అనుభవం, మునిసిపల్ మరియు అనుబంధ శాఖలలో పనిచేసి రిటైర్డ్ అయిన గెజిటెడ్ అధికారుల సర్వీసు పత్రా లను నిశితంగా పరిశీలించాలని, తప్పుడు పత్రాలతో అఫిడవిట్లు సమర్పించిన వారిని గుర్తించి, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, మున్సిపాలిటీకి పన్ను బకాయిలు ఉన్న వారిని, నేర చరిత్ర ఉన్న వారిని ఎంపికకు దూరంగా ఉ ంచాలని, నిబంధనల ప్రకారం కేటాయించిన మహిళా స్థానాలను అర్హులైన వారితోనే భర్తీ చేయాలని, పారదర్శకమైన ఎంపిక ద్వారానే పట్టణ అభివృద్ధికి అను భవజ్ఞులైన వ్యక్తుల సేవలు అందు తాయని మెట్‌పల్లి ప్రజలు అభిప్రా యపడుతున్నారు. తప్పుడు పత్రా లతో కౌన్సిల్‌లో అడుగుపెట్టే ప్రయ త్నాలను అధికారులు అడ్డు కోవా లని, నిజమైన ప్రతినిధులను ఎ న్నుకునేలా చూడాలని పట్టణ ప్రజ లు డిమాండ్ చేస్తున్నారు.

# సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్రావుకు అభినందనలు



కోరుట్ల ఏప్రిల్ 18 (మనం న్యూస్) : భారత న్యాయవ్యవస్థలో అత్యున్నత స్థాయి పరిశోధన, వృత్తిపరమైన ప్రతిభను కనబరిచిన మెట్పల్లి సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్రావును రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం న్యాయమూర్తి, జగిత్యాల జిల్లా పోర్ట్ఫోలియో జడ్జి రేణుక యారా శాలువతో సత్కరించి, అభినందనలు తెలిపారు. శనివారం కోరుట్లలో నూతనంగా ఏర్పాటు చేసిన అదనపు జూనియర్ సివిల్ జడ్జి, అదనపు జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా హాజరైన హైకోర్టు న్యాయమూర్తి హాజరయ్యారు. ఇటీవల మెట్పల్లి సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్రావు నిర్వహించిన చట్టపరమైన పరిశోధనలను అలహాబాద్ హైకోర్టు, దేశ అత్యున్నత న్యాయస్థానం ప్రామాణికంగా స్వీకరించిన విషయం తెలిసిందే. పోలీసు దర్యాప్తులో పాటించాల్సిన చట్టబద్ధమైన విధానాలు, రక్షణలపై ఆయన చేసిన చేసిన పరిశోధనలను అలహాబాద్ హైకోర్టు, సుప్రీం కోర్టు రెండు కేసులలో ఉదహరించిన నేపథ్యంలో నాగేశ్వర్రావుపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. హైకోర్టు న్యాయమూర్తి రేణుక యారా మాట్లాడుతూ మంథనిలో జూనియర్ సివిల్ జడ్జిగా ఉన్న కాలం నుంచి న్యాయపరిశోధన పట్ల చూపుతున్న నిబద్ధతను ఆమె అభినందించారు. నాగేశ్వర్రావు అందించిన మార్గదర్శకాలు దర్యాప్తు సంస్థలకు, యువ న్యాయమూర్తులకు దిక్సూచిగా నిలుస్తాయని పేర్కొన్నారు. జిల్లా న్యాయమూర్తి రత్నాపద్మావతి మాట్లాడుతూ మెట్పల్లి జ్యుడీషియల్ అధికారి, సీనియర్ సివిల్ జడ్జి నాగేశ్వర్రావుకు జాతీయ స్థాయిలో ఇలాంటి గుర్తింపు రావడం మన ప్రాంతానికి గర్వకారణమని అన్నారు. ఆయన పరిశోధనలకు అలహాబాద్ హైకోర్టుతో సుప్రీంకోర్టు తీర్పుల్లో చోటు లభించడం అభినందనీయమని కొనియాడారు.

## అభయాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నిక



కాల్వ శ్రీరాంపూర్ ఏప్రిల్ 18( మనం న్యూస్) : మండలంలోని గంగారం గ్రామపంచాయతీలో గల ఉషన్న పల్లి శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయ నూతన కమిటీ ఎన్నికలు ఫార్మర్ ఐడిసి చైర్మన్ ఈదశంకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు గత ఆలయ కమిటీ సభ్యుల పదవీకాలం పూర్తి కావడంతో నూతన కమిటీ నిర్వహించారు ఈ సందర్భంగా దేవాలయ కమిటీ అధ్యక్షులు గోనే సంజీవరెడ్డి పురోహితులు అంబరీష్ శర్మ మాట్లాడుతూ తమపై నమ్మకంతో బాధ్యతలు ఇచ్చిన గ్రామ ప్రజలందరికీ కమిటీ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అలాగే ఆలయ అభివృద్ధికి తమ వంతు సహాయంగా కృషి చేస్తామన్నారు ఆలయ నిర్మాత మాజీ ఐ డి సి చైర్మన్ ఈద శంకర్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు అధ్యక్షులుగా గోనే సంజీవరెడ్డి, ఉపాధ్యక్షులు ముష్కే రవి, ప్రధాన కార్యదర్శి మంద రాజిరెడ్డి, సహాయ కార్యదర్శి అనుముల రాజిరెడ్డి, కోశాధికారి ముస్కు సతీష్, కార్యవర్గ సభ్యులుగా ముస్కు శ్రీనివాస్, కూన సతీష్, ముస్కు అశోక్, ఆవుల తిరుపతి, ముస్కు డిగ్రీ తిరుపతి, అనుముల సుధారాణి, బండారి సంపత్, పెంట రాయమల్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు

## వివేకానంద విద్యాలయంలో గ్రాడ్యుయేషన్ డే



గంగాధర, ఏప్రిల్ 18, ( మనం న్యూస్ ): గంగాధర మండల కేంద్రంలోని వివేకానంద విద్యాలయంలో విద్యార్థుల స్నాతకోత్సవ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ లక్ష్మారెడ్డి, డైరెక్టర్ గుడి అనంతరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు తమ ప్రాథమిక దశను విజయవంతంగా పూర్తి చేసుకొని ఉన్నత విద్యలోకి అడుగుపెట్టడం సంతోషకరమని పేర్కొన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్ల తోపాటు ఇంటర్నేషనల్ రంగోత్సవ సెలబ్రేషన్స్ లో భాగంగా గెలుపొందిన 58 మంది విద్యార్థులకు మూడు విభాగాల్లో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ బహుమతులను అందజేసి అభినందించారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్యాలు తల్లిదండ్రులను విశేషంగా అలరించాయి. ఈ వేడుకలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉషారాణి, నర్సింగరావు, ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు, సిబ్బంది పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలు అమర్చుతూ యువకుడి మృతి

జైపూర్, ఏప్రిల్: 18 (మనం న్యూస్): జైపూర్ మండల కేంద్రంలోని కేజీబీవీ హాస్టల్లో సీసీ కెమెరాలు బిగిస్తుండగా ప్రమాదవశాత్తు పైనుంచి కింద పడి మంచిర్యాల నివాసి తోగిటి శివ (29) అనే యువకుడు మృతి చెందాడని శనివారం స్థానిక పోలీసులు తెలిపారు.వారి కథనం ప్రకారం, శుక్రవారం సాయంత్రం స్టాండ్‌పై నిలబడి పనిచేస్తుండగా పట్టుతప్పి కింద పడటంతో శివ అపస్మారక స్థితిలోకి వెళ్లాడు.వెంటనే అతడిని 108 అంబులెన్స్‌లో జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అప్పటికే మ-రణించినట్లు వైద్యులు నిర్ధారించారు.కాంట్రాక్టర్ రమేష్ సరైన రక్షణ చర్యలు తీసుకోకపోవడం వల్లే ఈ ప్రమాదం జరిగిందని మృతుడి సోదరుడు విజయ్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి వ్యాస రచన పోటీల్లో పెద్దపల్లి విద్యార్థిని ప్రతిభ





పెద్దపల్లి, ఏప్రిల్- 18 (మనం ప్రతినిధి): డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వ్యాస రచన పోటీల్లో పెద్దపల్లి జిల్లాకు చెందిన విద్యార్థిని ప్రథమ బహుమతి సాధించడం గర్వకారణమని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష శనివారం ప్రకటనలో తెలిపారు.తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఎస్సీ వసతి గృహాల విద్యార్థులకు నిర్వహించిన పోటీలలో, సుల్తానాబాద్ ప్రభుత్వ ఎస్సీ బాలికల వసతి గృహానికి చెందిన సందవేణి శ్రావ్య తన ప్రతిభను చాటి రాష్ట్రస్థాయిలో మొదటి స్థానంలో నిలిచిందని ఆయన పేర్కొన్నారు.ఏప్రిల్ 14న హైదరాబాద్ ట్యాంక్‌బండ్ వద్ద జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో శ్రావ్య పురస్కారాన్ని అందుకుంది. మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ (సీతక్క), సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ చేతుల మీదుగా 2,000 నగదు బహుమతి, ప్రశంసాపత్రం, మెమెంటోను అందుకున్నట్లు కలెక్టర్ వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ కోయ శ్రీ హర్ష విద్యార్థి శ్రావ్య ను కలెక్టరేట్ లో ప్రత్యేకంగా అభినందించారు. ప్రభుత్వ వసతిగృహాల్లో ఉంటూ విద్యార్థులు ఇలాంటి ఉన్నత శిఖరాలను అధిరోహించడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని ఆయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి అధికారి ఎం. రవీందర్, సహాయ సంక్షేమ అధికారి శ్రవణ్ కుమార్, వసతి గృహ సంక్షేమ అధికారి వి. మాధవి తదితరులు పాల్గొన్నారు.

## కొనసాగుతున్న సింగరేణి ఉచిత వైద్య శిబిరాలు

జైపూర్ ,ఏప్రిల్ :18 (మనం న్యూస్):జైపూర్ మండలంలోని ఎస్‌టిపిపి ప్రభావిత గ్రామాల్లో సింగరేణి సంస్థ సామాజిక బాధ్యతగా ఉచిత వైద్య శిబిరాలను కొనసాగిస్తున్నారు.శనివారం టేకుమట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో ప్లాంట్ యాజమాన్యం ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలు అందించారు.ప్లాంట్ ప్రభావిత గ్రామాల్లో ప్రజల ఆరోగ్య పరిరక్షణే ధ్యేయంగా ఉన్నతాధికారుల సూచన మేరకు ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సిహెచ్ చిరంజీవి తెలిపారు. ఈ శిబిరం ద్వారా గ్రామస్తుల ఆరోగ్య స్థితిగతులను తెలుసుకొని, ముందస్తు వ్యాధి నివారణ చర్యలు చేపట్టవచ్చని పేర్కొన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ప్లాంట్ వైద్యులు డాక్టర్ కె. పవన్ మాట్లాడుతూ సుమారు 42 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి, వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశామన్నారు.ఈ కార్యక్రమంలో సింగరేణి వైద్య సిబ్బంది, గ్రామ పంచాయతీ ప్రతినిధులు ,స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో రక్తదానంతో ఆదుకున్న ఆసరా ఫౌండేషన్



కరీంనగర్ ఏప్రిల్ 18(మనం బ్యూరో) : కరీంనగర్ జిల్లా కేంద్రానికి చెందిన ఆసరా ఫౌండేషన్ ఆపదలో హైదరాబాదులో చికిత్స పొందుతున్న వ్యక్తికి రక్తదానంతో ఆదుకున్నట్లు ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు ఎన్ఎస్ఎస్ జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ రాపోలు గోపి కృష్ణ తెలిపారు. నగరానికి చెందిన వ్యక్తి హైదరాబాద్ లోని అపోలో హాస్పిటల్ లో అనారోగ్యంతో చికిత్స పొందుతూ ఆపదలో "ఓ" పాజిటివ్ రక్తం అవసరం కాగా సంస్థ సభ్యుడు పి.సంతోష్ కుమార్ 14వ సారి రక్తదానంతో ఆదుకున్నాడు. ఈ సందర్భంగా రక్తదాతను ఆసరా ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ ఆర్. గోపి కృష్ణ, సంస్థ సభ్యులు ఎ. మహేందర్, బి. మహేష్, కె. సతీష్, జి. తిరుపతి, ఎం. రవిచందర్, ఎస్. నిఖిల్ తదితరులు అభినందించారు.

## విట్టంపేట అంగన్వాడి కేంద్రంలో ఘనంగా పోషణ్ పక్వాడ కార్యక్రమం




మెట్ పల్లి ఏప్రిల్ 18 (మనం న్యూస్) పోషణపక్వాడ కార్యక్ర మంలో భాగంగా మండలంలోని విట్టశేపేట గ్రామంలో గల. అంగ న్వాడి కేంద్రంలో శనివారం పోషణ్ పక్వాడ కార్యక్రమం నిర్వహించి నట్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ షమీం సుల్తానా తెలిపారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో ఈ సీ సీ ఈ డే, మరియు అక్షరాభ్యాసా లు, అన్నప్రాసనలు, సామూహిక సీమంతాలు నిర్వహించి. తల్లు లకు, కిశోర బాలికలకు, పోషకా హార విలువలను తెలిపామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆరేళ్ల లత చిరంజీవి, స్కూల్ టీచర్ శోభ, తల్లులు, పిల్లలు అంగ న్ వాడీ టీచర్లు సుశీల , ప్రమీల తదితరులున్నారు.

## వార్షిక క్రీడోత్సవ వేడుకలు

బెల్లంపల్లి, ఏప్రిల్, 18,(మనం న్యూస్) : బెల్లంపల్లి ఏరియా గోలేటి లోని సింగరేణి స్కూల్ మైదానం లో సోమవారం సాయంత్రం 4 గంటల నుండి సింగరేణి వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్ & గేమ్స్ అసోసియేషన్ 92వ వార్షిక క్రీడా దినోత్సవ వేడుకలు నిర్వహించనున్నట్లు జీఎం ఎం విజయభాస్కర రెడ్డి ఒక ప్రకటన ద్వారా శనివారం తెలిపారు. సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు మరియు కార్యక్రమానికి ముందు బాల, బాలికలకు, అధికారులకు, ఉద్యోగులకు, మహిళలకు క్రీడాపోటీలు నిర్వహించనున్నారు. ఏరియా స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల విజేతలకు బహుమతుల ప్రధానం ఉంటుందన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నిరసన



రామడుగు ఏప్రిల్ 18(మనం న్యూస్)..రామడుగు మండల బీజేపీ అధ్యక్షుడు మోడీ రవీందర్ ఆధ్వర్యంలో 131వ రాజ్యాంగ సవరణను బిల్లును ప్రవేశపెట్టిన పార్లమెంటులో వీగిపోయింది. మహిళ సాధికారత హక్కులను కోల్పోయే విధంగా కాంగ్రెస్ మిత్ర పక్షాలు కుట్ర పన్ని బిల్లును వీగిపోయేలా చేసి యావత్ మహిళా సమాజాన్ని అవమాన పరిచే విధంగా చేసిన మిత్రపక్షాలకు వ్యతిరేకంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు కొలపురి రమేష్, దళిత మోర్చా అధ్యక్షుడు చంటి జితేందర్, సందల పలకల మహేందర్, అనుపురం శంకర్ ,పూరెల్ల రాజశేఖర్ ,మాదం శివ, అనుపురం శ్రీనివాస్ ,కదరి శ్రీనివాస్, వేముల రమేష్, జిట్టవేణి అంజి ,వేముల అనీల్, గంటె అనిల్, కడార్ అశోక్, గుర్రం రంజిత్, ప్రవీణ్ , పూరెల్ల సన్నీ, అనుపురం సాగర్., గంటల గంగారెడ్డి, జవాజి సంజీవ్ , రాగం లక్ష్మణ్ .బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

**-రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు**

**-హాజరైన జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా**




కరీంనగర్ ఏప్రిల్ 18(మనం బ్యూరో)....ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఈ నెల 20 నుంచి 26వ తేదీ వరకు సంక్షేమ వారాన్ని పకడ్బందీగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుంచి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, సంక్షేమ శాఖల అధికారులతో సంక్షేమ వారం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. కరీంనగర్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ.. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా ఈ నెల 20వ తేదీ నుంచి 26వ తేదీ వరకు ప్రభుత్వ వసతి గృహాలు, గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల్లో షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ తెగలు, వెనుకబడిన తరగతులు, మైనారిటీ గురుకులాలు, విద్యాలయాలలో పారిశుద్ధ్య పనులు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు క్విజ్, చిత్రలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించాలని, వసతి గృహాలలో మరమ్మతు పనులను చేపట్టాలని ఆదేశించారు. విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి వసతులపై చర్చించాలని సూచించారు. స్కిల్ డెవలప్మెంట్ కార్యక్రమాలు చేపట్టాలని, వేసవి శిబిరం, బడిబాట కార్యక్రమాలు నిర్వహించాలని, రైతు రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేయాలని సీఎస్ సూచించారు.

**లిఆదర్శంగా నిలుద్దాం**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా సంక్షేమ వారాన్ని ప్రణాళిక ప్రకారం నిర్వహిద్దామని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా అధికారులతో శనివారం సాయంత్రం కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం విజయవంతం చేయడంపై పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాలు, హాస్టళ్లకు ప్రత్యేక అధికారులు తమ పరిధిలోని విద్యాలయాల్లో ఈ కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. జిల్లాలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు, వసతి గృహాలలో వంటగది, పారిశుధ్యం, మరమ్మతు పనులు చేపట్టాలని సూచించారు. విద్యార్థులకు వివిధ విభాగాల్లో పోటీలు నిర్వహించాలని స్కిల్ డెవలప్మెంట్, విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో సమావేశాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. వేసవి శిబిరాలు, బడిబాట కార్యక్రమాలను జిల్లాలో అధికారుల సమన్వయంతో పకడ్బందీగా చేపడదామని పేర్కొన్నారు రైతుల రిజిస్ట్రీ 100 శాతం పూర్తి చేసేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. సంక్షేమ వారాన్ని కరీంనగర్ జిల్లాలో అత్యద్భుతంగా నిర్వహించి రాష్ట్రంలోని ఆదర్శంగా నిలుద్దామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే డిపిఓ జగదీశ్వర్ పీడీ హౌసింగ్ శ్రీనివాస్ ఎస్సీ కార్పొరేషన్ ఈడీ తిరుమలరావు బీసీ సంక్షేమ శాఖ అధికారి అనిల్ ప్రకాష్ డిటిడిఓ సంగీత అధికారులు పాల్గొన్నారు.

# బెల్లంపల్లిలో గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తుల అరెస్టు

బెల్లంపల్లి, ఏప్రిల్ 18,(మనం న్యూస్) : బెల్లంపల్లి పట్టణంలోని పంచముఖి హనుమాన్ స్టాచ్ వద్ద గంజాయి రవాణా చేస్తున్న ఇద్దరు వ్యక్తులను పట్టుకున్నట్లు బెల్లంపల్లి వన్ టౌన్ సిఐ కే శ్రీనివాసరావు తెలిపారు. పట్టుబడిన నిందితులు ా1 ఎండి ముజ్జు ,ా2 మైనర్, పరారీలో ా3 ఎస్.కె ఫర్జానా, ఉన్నట్లు తెలిపారు వారి వద్ద నుండి 405 గ్రాముల 20,250 పిలువగల గాంజా, టీఎస్ 19బి 1076 రాయల్ ఎన్ఫీల్డ్ క్లాసిక్350 బైక్, రెండు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సందర్భంగా సిఐ మాట్లాడుతూ తాళ్ల గురుజాల ఎస్సై రామకృష్ణ తమ పోలీస్ సిబ్బందితో పెట్రోలింగ్ నిర్వహిస్తుండగా ఎండి ముజ్జు, మైనర్ ఇద్దరు అనుమానాస్పదంగా కనిపించడంతో వారి వద్ద ఉన్న బైకును పరిశీలించగా సుమారు 45 గ్రాముల గాంజా లభ్యం కావడంతో పంచనామా నిర్వహించారని తెలిపారు. గంజాయి వంటి మాదక ద్రవ్యాల అక్రమ రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని, తక్కువ సమయంలో ఎక్కువ డబ్బులు సంపాదించాలని ఆశతో ఇలాంటి చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడితే కఠినంగా వ్యవహరిస్తామని, గంజాయి వినియోగం ఆరోగ్యానికి హానికరమే కాకుండా కుటుంబాన్ని, సమాజాన్ని, దెబ్బతీస్తుందని మాదక ద్రవ్యాల నిర్మూలనకు పోలీసులు ఎలాంటి తాగి పడాలని స్పష్టం చేశారు. చట్ట విరుద్ధ కార్యక్రమాలకు పాల్పడే వారిపై చర్యలు తీసుకుంటామని సిఐ హెచ్చరించారు. ఈ కేస్ చేయించడంలో సిఐ శ్రీనివాసు, ఎస్సై రామకృష్ణ, క్రైమ్ పార్టీ హెడ్ కానిస్టేబుల్ రాజేశ్వరరావు, సదానందం, కానిస్టేబుళ్లు దేవేందర్, రాజేష్, హోంగార్డు హాజీలను డిసిపి ప్రశంసించారు.




# విస్డం హైస్కూల్లో ఘనంగా గ్రాడ్యుయేషన్ డే వేడుకలు



చిగురుమామిడి ఏప్రిల్ 18,(మనం న్యూస్) పాఠశాలలో నిర్వహించే గ్రాడ్యుయేషన్ డే వేడుకలు చిన్నారి విద్యార్థులలో చదువుపై ఆసక్తిని పెంచడమే కాకుండా,వారిలో మరింత సృజనాత్మకత పెంపొందిస్తాయని బొమ్మనపల్లి విస్డం ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ కరస్పాండెంట్ కంది సంధ్య,ప్రిన్సిపాల్ మోర సత్యనారాయణలు తెలిపారు. శనివారం మండలంలోని బొమ్మనపల్లి గ్రామంలోని విస్డం హైస్కూల్లో గ్రాడ్యుయేషన్ డే వేడుకలను విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ప్రీ-ప్రైమరీ,కేజీ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు చిన్న పిల్లల తొలి విద్యా మైలురాయిని పురస్కరించుకుని ఎంతో ఘనంగా,ఉత్సాహంగా నిర్వహించారు. చిన్నారులు గ్రాడ్యుయేషన్ గౌన్లు,టోపీలు ధరించి సర్టిఫికెట్లు అందుకోవడం, సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించడం విద్యార్థుల తల్లిదండ్రులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఆహ్లాదకరమైన వాతావరణంలో నాణ్యమైన విద్యను అందించడమే లక్ష్యంగా విస్డం స్కూల్ యాజమాన్యం నిత్యం పనిచేస్తుందని చెప్పారు. ప్రతి విద్యార్థి తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తిస్తూ,కష్టపడి చదివి ఉన్నత శిఖరాలకు ఎదగాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన విద్యను అలవర్చుకోవాలని,విద్యార్థుల ఆత్మవిశ్వాసాన్ని పెంచి,ప్రాథమిక విద్యకు ఇలాంటి కార్యక్రమాలు పునాది వేస్తాయన్నారు. పునాది స్థాయి విద్యను విజయవంతంగా పూర్తి చేసినందుకు గుర్తుగా ఉండేందుకు పిల్లలకు గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించి సర్టిఫికెట్లను అందజేస్తున్నట్లు చెప్పారు. పిల్లల ఎదుగుదలలో ఉపాధ్యాయుల కృషిని ఈ సందర్భంగా అభినందించి సర్టిఫికెట్లను అందజేశారు. చిన్నారుల ఆటపాటలు,నృత్యాలు ఈ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తోట రమేష్,ప్రవీణ,అప్పాల రమేష్,ఎంద్ర రాజు,బోలిశెట్టి సురేశ్,విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయుని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# బొమ్మకల్ ప్రాథమిక పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు



సైదాపూర్ ఏప్రిల్ 18 (మనం న్యూస్) : బొమ్మకల్ ప్రాథమిక పాఠశాల లో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంఈఓ కట్ట రవీంద్ర చారి హాజరై సరస్వతి మాత చిత్రపటానికి జ్యోతినీ వెలిగించి, కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాఠశాల ఎన్రోల్మెంట్ అకాడమిక్ మానిటరింగ్ చాలా బాగున్నాయి అని పాఠశాల విద్యార్థుల నృత్యాలు చాలా ఆకట్టుకున్నాయని తెలిపారు. అకాడమిక్ సైడు మౌలిక వసతులకు పాఠశాలకు మద్దతిస్తామని తెలిపారు. అనంతరం గ్రామ సర్పంచ్ వేముల శ్రీకాంత్ మాట్లాడుతూ, పాఠశాల మౌలిక వసతులకు గ్రామపంచాయతీ ఎప్పుడు మద్దతిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ హెడ్మాస్టర్ సత్యనారాయణ, ప్రధానోపాధ్యాయులు చిట్టి లక్ష్మారెడ్డి, హై స్కూల్ హెచ్ఎంనల్లమారుతి,నాగార్జున డైరీ సిఎండి ప్రభాకర్ రావు, రిటైర్డ్ ఎంఈఓ ఏలూరు నర్సిరెడ్డి, ఉప సర్పంచ్ కొంకట పవన్, మాజీ సర్పంచ్ ఏరుకొండ సుధీర్, రిటైర్డ్ హెచ్ఎం భగవాన్ రెడ్డి,రిటైర్డ్ మైనింగ్ సర్దార్ ఏలూరు తిరుపతి రెడ్డి, లక్కిరెడ్డి విజేందర్ రెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, వార్డు సభ్యులు ,ప్రజా ప్రతినిధులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రైతులకు మరో 15రోజులు సాగునీరు విడుదల చేయాలి




చిగురుమామిడి ఏప్రిల్ 18 (మనం న్యూస్) : చిగురు మామిడి,మండలంలోని రేకొండ గ్రామ శివారులో కెనాల్ నుండి వచ్చే సాగునీరుపై ఆధారపడి దాదాపు 100ఎకరాల్లో రైతులు వరి పంటలు సాగు చేశారని రైతులు తెలిపారు.రబి సీజన్ ఆరంభంలో కెనాల్ కట్టలు తెగిపోవడం,తదితర సమస్యల వల్ల రెండు నెలలకు పైగా సాగునీరును ఆలస్యంగా విడుదల చేశారని,దీంతో పంటలు తాము లేటుగా వేశామని రైతులు దొడ్ల తిరుపతిరెడ్డి,గంద్రతి రామయ్య, నక్క లింగయ్య,గంద్రతి తిరుపతి,అప్పాల శ్రీను,బండోజు సదయ్య,పేరాల వేణులు తెలిపారు.వరి పంటలు పాలు పోసుకునేదశలో ఉన్నాయని,కెనాల్ బంద్ చేస్తే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు.సంబంధిత అధికారులు స్పందించి కెనాల్ నీళ్లు బంద్ చేయకుండా,మరో 15రోజులు నీటిని విడుదల చేయాలని రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను,సంబంధిత శాఖ అధికారులను రైతులు వేడుకుంటున్నారు.కెనాల్ నీళ్లు బంద్ చేస్తే వందల ఎకరాల పంటలు ఎండిపోయే పరిస్థితి ఉందని వారు దీనంగా చెబుతున్నారు.

# వడదెబ్బతో వ్యవసాయ కూలి మృతి

మంథని ఏప్రిల్18 (మనం న్యూస్) వడదెబ్బకు గురై వ్యవసాయ కూలి మృతి చెందాడు. పెద్దపల్లి జిల్లా మంథని మండలం చిన్న ఓదాల గ్రామానికి చెందిన దాసరి రమేష్ (48) అనే వ్యవసాయ కూలీ తన పొలం మోటర్ కాడికి వెళ్ళాడు. వడదెబ్బ తాకడంతో అక్కడినే పడిపోయి మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.బాధిత కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు అధికారులను కోరారు.

# వేములవాడ భీమేశ్వర స్వామిని దర్శించుకున్న హీరోయిన్ అనన్య నాగళ్ల

వేములవాడ,ఏప్రిల్ 18(మనం న్యూస్):వేములవాడలోని శ్రీరాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో సినీ హీరోయిన్ అనన్య నాగళ్ల దర్శనం చేసుకున్నారు.ఈ సందర్భంగా ఆమె స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, కోడె మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు ఆమెకు ఆశీర్వచనం అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం డీఈవో భాస్కర శర్మ ఆమెకు లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు. ఇక 'లీసా' సినిమా షూటింగ్‌ను కరీంనగర్‌లో పూర్తి చేసుకున్న సందర్భంగా, చిత్ర యూనిట్ సభ్యులు కూడా ఈ దర్శనంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డీపీఓ సతీష్ రెడ్డి, వీడియో గ్రాఫర్, డైరెక్టర్ జోహార్, ప్రొడ్యూసర్ చందు, అలాగే ప్రొడ్యూసర్ బీరప్ప నేని శివ పాల్గొన్నారు.



# వెల్ఫేర్ వీక్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జగిత్యాల ఏప్రిల్ 18(మనం ప్రతినిధి) : ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (జూ) కె. రామకృష్ణ రావు ఫార్మర్ రిజిస్ట్రేషన్ మరియు "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమంపై ప్రత్యేకంగా ఏప్రిల్ 20వ తేదీ నుండి చేపట్టనున్న "వెల్ఫేర్ వీక్" అమలు అంశంపై శనివారం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ములుగు జిల్లా నుండి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణభివృద్ధి శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ మరియు ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి సీతక్క పాల్గొన్నారు.జగిత్యాల జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణభివృద్ధి శాఖ, స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ మరియు ఆర్డబ్ల్యూఎస్ శాఖ మంత్రి సీతక్క మాట్లాడుతూప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతంగా కొనసాగుతుందని, ఇంతకుముందు జరిగిన కార్యక్రమాల లాగే "వెల్ఫేర్ వీక్" కూడా విజయవంతంగా నిర్వహించడానికి అన్ని రకాల ఏర్పాటు చేసుకోవాలని అలాగే అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులను సమన్వయం చేసుకొని ఈ వెల్ఫేర్ వీక్ ను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణ రావు మాట్లాడుతూరాష్ట్రంలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని ఇప్పటివరకు సుమారు 61% పూర్తి చేశామని జూన్ రెండవ తేదీ వరకు 100% ఫార్మర్ రిజిస్ట్రేషన్ జరిగేలా తగిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్లకు సూచించారు.ఇకనుండి ప్రతివారం దీనిపైన సమీక్ష జరుగుతుందని, అందువల్ల ఫార్మర్ రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలని తద్వారా భవిష్యత్తులో జరిగే లబ్ధి రైతులకు నేరుగా జరిగే అవకాశం ఉందని అందుకోసం ఫార్మర్ రిజిస్ట్రేషన్ జూన్ రెండవ తేదీ వరకు పూర్తి చేయాలని అందుకు అనుగుణంగా జిల్లా వారీగా తగిన కార్యాచరణ రూపొందించుకోవాలని సూచించారు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక విజయవంతంగా కొనసాగుతుందని ఇప్పటివరకు చేపట్టిన కార్యక్రమాలు విజయవంతంగా కొనసాగాయని ఇందులో అధికారుల పాత్ర కీలకమని పేర్కొన్నారు ముఖ్యంగా హెల్త్ వీక్ మరియు ప్రస్తుతం కొనసాగుతున్న అరైవ్ అలైవ్ విజయవంతంగా కొనసాగేలా అధికారులు తీసుకుంటున్న చర్యలను ప్రశంసించారు.ఏప్రిల్ 20వ తేదీ నుండి 26వ తేదీ వరకు నిర్వహించనున్న "వెల్ఫేర్ వీక్" సందర్భంగా అన్ని రకాల సంక్షేమ హాస్టల్లో ఈ కార్యక్రమాలు సంబంధిత శాఖల సంక్షేమ అధికారులు ప్రణాళిక ప్రకారం నిర్వహించాలని సూచించారు.ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళిక కార్యక్రమాల లక్ష్యాలను సాధించేందుకు అన్ని శాఖలు పరస్పర సమన్వయంతో పనిచేయాలని, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత, వేగం, సమగ్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. ప్రతి కార్యక్రమాన్ని నిర్దిష్ట కాలపట్టిక ప్రకారం పూర్తి చేయాలని, పనితీరును నిరంతరం సమీక్షించాలని సూచించారు.ఈ సందర్భంగా ఏప్రిల్ 20 నుండి ఏప్రిల్ 26 వరకు "వెల్ఫేర్ వీక్" నిర్వహణలో భాగంగా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. వాటిలో ముఖ్యంగాఏప్రిల్ 20 నుండి 26 వరకు సంక్షేమ హాస్టల్ వెల్ఫేర్ల లో కేటాయించిన అధికారుల ద్వారా అన్ని హాస్టల్లో సందర్శించి హాస్టల్ భవనాలు మరియు విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలు అందే విధంగా చూడడం. ఏప్రిల్ 20 తేదీన అన్ని సంక్షేమ హాస్టలను కేటాయించిన అధికారులు ప్రత్యక్షంగా సందర్శించి ముఖ్యంగా హాస్టల్ లోని కిచెన్ పరిశుభ్రంగా ఉండే విధంగా చూడడం అలాగే పాఠశాల భవనం లోపల చుట్టుపక్కల పరిసరాల్లో పరిశుభ్రత ఉండే విధంగా చూడడం మరియు పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం.ఏప్రిల్ 21వ తేదీన సంక్షేమ హాస్టల్లోని విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ నిర్వహించడం దీనిలో భాగంగా క్విజ్ కాంపిటీషన్ డిబేట్లు, డ్రాయింగ్ అండ్ పెయింటింగ్ మరియు వీధి నాటకాలు వంటి కార్యక్రమాలు నిర్వహించడం.




ఏప్రిల్ 22వ తేదీన అన్ని సంక్షేమ హాస్టల్లో మైనర్ రిపేర్లు కోసం ప్రత్యేక డ్రైవ్ చేపట్టడం. సంక్షేమ హాస్టల్లో కొనసాగుతున్న ప్రభుత్వ మరియు ప్రైవేట్ భవనాలు మైనర్ రిపేర్లు గుర్తించి వాటిని సరి చేసే విధంగా చర్యలు తీసుకోవడం.ఏప్రిల్ 23న అన్ని పాఠశాలల్లో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశాలు నిర్వహించడం ఇందులో భాగంగా మీటింగ్ నిర్వహిస్తూ పాఠశాల అభివృద్ధి గురించి విద్యార్థుల పురోగతి గురించి చర్చించడం తల్లిదండ్రులను మాట్లాడించడం మరియు వారి నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకోవడంఅలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను సన్మానించడం.

## ఏప్రిల్ 24 తేదీన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు

దీనిలో భాగంగా విద్యార్థులు, నిరుద్యోగ యువత కోసం వివిధ అవకాశాలపై అవగాహన కల్పించడం, వాటిలో నమోదు అయ్యేలా చూడడం మరియు ఉపాధి అవకాశాల కల్పించే ఉద్దేశంలో నైపుణ్యాభివృద్ధి మరియు ఉపాధి కార్యక్రమాలు నిర్వహించడం.

ఏప్రిల్ 25 తేదీన విద్యార్థులకు సమ్మర్ క్యాంపులు నిర్వహించడం.

క్రీడలు, కళలు, హస్తకళలు, సంగీతం, డిజిటల్ లెర్నింగ్ మరియు వ్యక్తిత్వ వికాసం వంటి రంగాలలో సమ్మర్ క్యాంపులు నిర్వహించడం.

ఏప్రిల్ 26 తేదీన బడిబాట /హాస్టల్ బాట కార్యక్రమం నిర్వహించడం. దీనిలో భాగంగా పాఠశాలలో ఖాళీలను గుర్తించడం ప్రత్యేక డ్రైవ్ పెట్టి విద్యార్థులను ఐడెంటిఫై చేయడం అలాగే కమ్యూనిటీ ఇన్వాల్వ్మెంట్ చేయడం ద్వారా ఖాళీ లను భర్తీ చేయాలని సూచించారు

వెల్ఫేర్ వీక్ కార్యక్రమంలో భాగంగా ప్రతిరోజు జరిగే కార్యక్రమాన్ని డాక్యుమెంటేషన్ చేయాలని, సమయానుకూలంగా రిపోర్టులు పంపాలని, ప్రతిరోజు జరిగిన కార్యక్రమంలో ఉన్నతంగా చేసిన పది పనులకు సంబంధించి ఫోటోలను ప్రెస్ ద్వారా రిలీజ్ చేయాలని, అందుకు 10 ముఖ్య పనులను గుర్తించాలని మరియు మీడియా కవరేజ్ అయ్యేలా డి పి ఆర్ ఓ లకు ఆదేశాలు ఇవ్వాలని అన్ని జిల్లాల కలెక్టర్లకు సూచించారు.అంతకుముందు వివిధ శాఖల ఉన్నత అధికారులు మరియు కలెక్టర్ల నుండి ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాల గురించి మరియు చేపట్టబోయే వెల్ఫేర్ వీక్ ప్రణాళిక గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి సత్యప్రసాద్ మాట్లాడుతూ జగిత్యాల జిల్లాలో ఫార్మర్ రిజిస్ట్రేషన్ కొనసాగుతుందని ఇప్పటివరకు జిల్లాలో 66% పూర్తయిందని, జూన్ 2వ తేదీలోగా పూర్తిస్థాయిలో 100% ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేసే విధంగా వ్యవసాయ శాఖ అధికారులు రెవెన్యూ శాఖ అధికారులతో సమన్వయం చేసుకొని దీనిని పూర్తి చేయాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు జగిత్యాల జిల్లాలోని 117 సంక్షేమ హాస్టల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించాలని, ఇప్పటికే హాస్టల్ వారీగా అధికారుల నియమించాలని అధికారులు విధిగా రోజువారీగా కార్యక్రమాలకు హాజరై ఈ వెల్ఫేర్ వీక్ కార్యక్రమాన్ని జిల్లాలో విజయవంతం చేయాలని, ఎందుకు సంబంధిత శాఖ అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని, అలాగే కేటాయించిన అధికారులు విధిగా సంక్షేమ హాస్టల్లో సందర్శించాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) బి. రాజ గౌడ్ , సంబంధిత శాఖల జిల్లా స్థాయి అధికారులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎంపీ తేజస్వి సూర్య వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మను దగ్ధం



రామకృష్ణాపూర్, ఏప్రిల్ 18, (మనం న్యూస్) : క్యాతనపల్లి మున్సిపాలిటీ అమ్మ గార్డెన్ స్టేజి దగ్గర గద్దెరాగడిలో పట్టణ అధ్యక్షులు పల్లె రాజు ఆధ్వర్యంలో శనివారం తేజస్వీ సూర్య దిష్టిబొమ్మని దగ్ధం చేసి ఈ ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు రఘునాథ రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం,తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు గురించి తెలియని బిజెపి ఎంపీ తేజస్వి సూర్య లోక్ సభ లో ఇండియా పాకిస్తాన్ విభజన లాగా జరిగిందని అవహేళనగా మాట్లాడడం, మైక్ ఇచ్చారుగా అని ఏది పడితే అది తెలంగాణ గురించి మాట్లాడితే ఊరుకునేది లేదని, నీలాంటి విలువలేని వాళ్లకు తెలంగాణను పాకిస్తాన్తో పోల్చడం సరి కాదు,తెలంగాణ రాష్టమేమి ఒక్కరు సాధించిన త్యాగఫలం కాదు. కన్నడ రాష్ట్రశీ వాడికి తెలంగాణ ఉద్యమం గురించి ఎలా తెలుస్తుంది. నిజాం పాలకుల నుంచి హైదరాబాద్ రాష్ట్ర ఏర్పాటు, ఆ తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో తెలంగాణను అన్ని వర్గాలలో అన్ని విభాగాలలో అభివృద్ధి చేయకపోవటంతో ఇక్కడి తెలంగాణ ప్రజలు సాహితీవేత్తలు, కళాకారులు,రాజకీయ నాయకులువిద్యార్థులు ప్రతి ఒక్కరు పెద్ద ఎత్తున తమకు జరుగుతున్న అన్యాయాన్ని ఎదిరించి స్వరాష్ట్రం కోసం ఎంతోమంది ప్రాణ బలిదాలకు సిద్ధపడి తెలంగాణను తీసుకొచ్చుకుంటే కుర్రకూతల కూసే బిజెపి ఎంపీ తేజస్వీ సూర్య లాంటి బచ్చగాళ్ళకి తెలంగాణ రాష్ట్రం గురించి ఎలా తెలుస్తుంది. ఫ్యాషన్ అయిపోయింది ప్రతి ఒక్కరు తెలంగాణ గురించి మాట్లాడడం, తేజస్సు సూర్య నువ్వేమి తెలంగాణను ఉద్ధరించలేదు తెలంగాణకు సాయం చేయలేదు తెలంగాణ యొక్క బాగోగులను చూసుకోలేదు అలాంటి నువ్వు,నీకెక్కడిది మా తెలంగాణ గురించి మాట్లాడడానికి, అనవసరంగా కారు కూతలు కూసేవనుకో ఇకపై నువ్వు తెలంగాణ మాట ఎత్తితే ఢిల్లీలో కూడా నిన్ను అడ్డుకుంటాం, చిత్తశుద్ధి లేని తెలంగాణ బిజెపి ఎంపీలు తెలంగాణ గురించి ఇంత మాట్లాడుతున్న తేజస్వీ సూర్యను ఒక్కసారి కూడా నిలదీయకుండా వాడి వెనకనే వంతపడడం నిజంగా సిగ్గుచేటని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు,మాజీ జిల్లా అధికార ప్రతినిది ఒడ్నాల శ్రీనివాస్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపతి రాజయ్య,మాజీ మున్సిపల్ ఛైర్ పర్సన్ జంగం కళ,జిల్లా కార్యదర్శి గోపతి బానేష్,కౌన్సిలర్లు గుర్రం శ్రీనివాస్,భీమ మల్లేష్,కూతురు ప్రభాకర్,మెట్ట సుధాకర్, నక్క శ్రీనివాస్,పనస రాజయ్య,చంద్రగిరి ఎల్లయ్య,మేకల శ్రీను,సంఘ తిరుపతి,పందిరి లింగయ్య,ఉటూరి రాజానర్సు,నేరెళ్ల చంద్రయ్య,లక్ష్మా రెడ్డి,లచ్చులు, కనుకుట్ల కనకయ్య,సంజీవ రెడ్డి, వేణిగాళ్ల శ్రీనివాస రావు,నాగరాజు, ప్రేమ్ సాగర్, రామ్ సాయి, కుర్మ ప్రసాద్ మహిళ నాయకురాళ్లు పుష్ప, సృజన తదితరులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి సంఘీభావం



రామకృష్ణాపూర్, ఏప్రిల్ 18,( మనం న్యూస్) రామకృష్ణాపూర్ సిహెచ్ పి లో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘం ఆధ్వర్యంలో టెండర్ రద్దు అయిన 230 మంది కాంట్రాక్టు కార్మికులు గత కొన్ని రోజులుగా చేస్తున్న ఆందోళన కార్యక్రమంలో భాగంగా శనివారం రామకృష్ణాపూర్ పట్టణంలోని సి. హెచ్.పి కి రావడం జరిగింది. వారి పోరాటానికి మద్దతుగా సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు తరపున సంఘీభావం తెలియజేస్తూ బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకటస్వామి మాట్లాడుతూ గత పది రోజులుగా కాంట్రాక్టు కార్మికులు వివిధ పద్ధతుల్లో ఆందోళన కార్యక్రమాలు చేయడం జరుగుతుందని వారి ఆందోళన కార్యక్రమాలను గమనించిన గౌరవ కార్మిక శాఖ మంత్రి స్థానిక ఎమ్మెల్యే వివేక్ స్పందిస్తూ కొత్త టెండర్ లోను ఎలాంటి షరతులు, కొత్త నిబంధనలు లేకుండా పాతవారిని తీసుకోవాలని స్తానిక జిఎం కి సూచించడం జరిగిందని, దాని ప్రకారం స్థానిక జీఎం స్పందించి ప్రైవేట్ సెక్యూరిటీ సిబ్బందికి భరోసా కల్పిస్తూ ఆందోళనలకు తెరదించాల్సిన అవసరం ఉన్నదన్నారు. కొత్త టెండర్ లో పోస్టుల సంఖ్యను 90కి తగ్గించకుండా పాత విధంగా 126 పోస్టులకు తీసుకోవాలని లేదంటే పోరాటం మరింత ఉధృతం చేయడానికి సంఘీభావం తెలుపుతున్న అన్ని యూనియన్లను కలుపుకొని పోవడానికి సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ కార్మిక సంఘం సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు దూలం.శీను తో పాటు సి. హెచ్.పిట్ సెక్రటరీ గుజ్జ.సతీష్, పంగ.మల్లేష్ సీనియర్ నాయకులు అలవాల.సంజీవ్ మరియు సిహెచ్పి కార్మికులు ఉన్నారు.

# గంజాయి అమ్మే మహారాష్ట్ర వ్యక్తితో పాటు సేవిస్తున్న మరో ఇద్దరిని అరెస్ట్ చేసిన పోలీసులు



కోరుట్ల ఏప్రిల్ 18 (మనం న్యూస్) : కోరుట్ల పట్టణం లోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ వెనుక గల కాలి స్థలంలో శనివారం రాత్రి ఇద్దరు వ్యక్తులు గాంజాయ్ తాగుతున్నారా అన్న సమాచారం మేరకు నాతో పాటు ఇద్దరు ప్రభుత్వ పంచుల సమక్షంలో సిబ్బంది ఎస్ఐ చిరంజీవి ఆధ్వర్యంలో అక్కడ రైడ్ చేసి గాంజా తాగుతున్న ఇద్దరు వ్యక్తులని (అబ్దుల్ ఉమేర్, షేక్ ఆరిఫ్ ఖాన్) అను ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకొని విచారించగా వారు గత కొద్ది రోజులుగా గంజాయి కి అలవాటు పడి, వీరు కొద్దిరోజులుగా కోరుట్ల పట్టణంలోని మామిడికాయల బండిలో పనిచేసే కృష్ణ జూంబేకర్ , అమరావతి జిల్లా, మహారాష్ట్ర అనే వ్యక్తి వద్ద గంజాయిని కొని తాగుతూ, ఎవరైనా అడిగినా వాళ్లకి అమ్ముతూ వాళ్ళ జీవన కొనసాగుతారని చెప్పగా, కృష్ణ జుంబైకేర్ అనే వ్యక్తిని కూడా అదుపులోకి తీసుకొని వారి వద్ద కూడా గంజాయి 80 గ్రాముల గంజాయి, 3 సెల్ ఫోన్లు సీజ్ చేసి వారి ముగ్గురు పైన కేసు నమోదు చేసినట్లు కోరుట్ల ఎస్ఐ చిరంజీవి పేర్కొన్నారు.

# కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



మల్యాల, ఏప్రిల్ 18,( మనం న్యూస్) : దేశ జనాభాలో సగం మహిళలు అని చెప్పేసి గర్వంగా చెప్పుకునే మన భారతదేశం పార్లమెంట్ లో మహిళకు 33 శాతం రిజర్వేషన్ల కోసం బిల్లు ప్రవేశ పెడితే కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు వ్యతిరేకించినందుకు కాంగ్రెస్ వైఖరిని నిరసిస్తూ బిజెపి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మల్యాల అంగడి బజార్ లో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లును అడ్డుకోవటం యావత్ భారత మహిళా లోకాన్ని అవమాన పరిచి తీరని అన్యాయం చేశారని అన్నారు. మహిళల కోసం భారతీయ జనతా పార్టీ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎప్పుడూ కూడా వారి సంక్షేమం కోసం వెనుకడుగు వేయలేదని, చట్ట సభల్లో మహిళా ప్రాతినిధ్యం మహిళ ఎంపవరింగ్ అంటూ కేవలం సభల్లో మాత్రమే చెప్పే కాంగ్రెస్ బిల్లు తీసుకొస్తే దానిని అడ్డుకుందని దుయ్యబెట్టారు. రాబోయే రోజుల్లో భారత నారి శక్తి ఎంటో కాంగ్రెస్ పార్టీకి తెలిసి వచ్చేలా ఎక్కడిక్కడ ఆ పార్టీని బొంద పెట్టే పని చేస్తారని ఇండియా కూటమిని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు బింగి వేణు, మండల బీజేపీ ప్రధాన కార్యదర్శి పిల్లి రాజశేఖర్, బొబ్బిలీ వెంకటస్వామి, రాచర్ల రాములు, గొల్లపల్లి సర్పంచ్ నడిపి మల్లేశం, బీజేవైఎం మండల అధ్యక్షులు గౌతం, మండల ఉపాధ్యక్షులు కోన శ్రీను, ఎస్సీ మోర్చ సుంకపాక టైటస్, నీలం రవి, రుత్త కిసాన్, నక్క ఆనందం, రాచర్ల రమేష్, సందీప్, ముత్యాల మధు, సెర్ల పరశురామ్, పత్రీ సాగర్, దాసరి నరేష్, ఉప్పరి శేఖర్, ప్రశాంత్, బీజేపీ మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిలిమిటేషన్ బిల్లును వ్యతిరేకిద్దాం



బెల్లంపల్లి రూరల్, ఏప్రిల్ 18,(మనం న్యూస్): ఎంసిపిఐయు రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు బెల్లంపల్లి పట్టణంలోనీ ఎంసిపిఐయు పార్టీ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డి లిమిటేషన్ బిల్లుకు వ్యతిరేకంగా అత్యవసర సమావేశం శనివారం ఏర్పాటు చేయటం జరిగింది ఈ సందర్భంగా ఎంసీపీఐయు పార్టీ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్, జిల్లా సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్, మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం హడావిడిగా ప్రవేశపెట్టిన మహిళ రిజర్వేషన్ బిల్లును లింకు పెట్టుకుని నియోజకవర్గాలను తమకు అనుకూలంగా పెంచుకొని 2029 ఎన్నికల్లో గెలవాలని ప్రయత్నాలకు పార్లమెంటులో అడ్డుకట్ట పడిందన్నారు మహిళా రిజర్వేషన్ బిల్లు అనే సెంటిమెంటుతో ప్రచారం చేసిన తమ రాజకీయాన్ని లక్ష్యం నెరవేర్చేందుకు ప్రధానమంత్రి కేంద్ర ప్రభుత్వం చేసిన పచ్చికలు పారలేదన్నారు పార్లమెంటు సాక్షిగా ఎన్డీఏ కుట్రలను ఎండగట్టి మహిళా రిజర్వేషన్ బిల్లుతో తీసుకొచ్చిన డీలిమిటేషన్ బిల్లుల కుట్రలను బయటపెట్టిందన్నారు మహిళా రిజర్వేషన్ బిల్లుకు మద్దతు కు ఎవరు వ్యతిరేకం కాదన్నారు మహిళా రిజర్వేషన్ బిల్లు ముసుగులో తీసుకొచ్చిన డీలిమిటేషన్ బిల్లు ల గురించి పెద్దగా చర్చ లేకుండా చేసినారని కేంద్రపాలకులు చేస్తున్న తప్పుడు విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు పెద్ద ఎత్తున పోరాడాలున్నారు కేంద్ర ప్రభుత్వానికి అనుకూలమైన బీజేపీ రాష్ట్రాలలో 2011 జనాభా లెక్కల ప్రకారం పార్లమెంట్ సీట్లు పెంచుకోవాలని కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తున్న అన్నారు.దక్షిణ భారతదేశంలో 2011 జనాభా లెక్కల ప్రకారం పార్లమెంటు సీట్లు తగ్గే ప్రమాదం ఉందన్నారు 2026 జనాభా లెక్కల ప్రకారం పార్లమెంటు సీట్లు దక్షిణ భారతదేశంలో పెంచాలని ఎంసిపిఐయు పార్టీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుందన్నారు ముఖ్యంగా తెలంగాణ రాష్ట్రానికి డీలిమిటేషన్ బిల్లు ప్రకారం అన్యాయం జరుగుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఎంసిపిఐయు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రోడ్ సేఫ్టీ పోటీల విజేతలకు జిల్లా కలెక్టర్ ప్రశంసలు



రాజన్న సిరిసిల్ల, ఏప్రిల్ -18(మనం ప్రతినిధి ):జాతీయ రహదారి భద్రతా (రోడ్ సేఫ్టీ) మాసోత్సవాల సందర్భంగా భాగంగా వివిధ పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. జాతీయ రహదారి భద్రతా (రోడ్ సేఫ్టీ) మాసోత్సవాల సందర్భంగా పోలీస్ శాఖ,రవాణా శాఖ ఆధ్వర్యంలో ఈ ఏడాది జనవరి 1 వ తేదీ నుంచి 31 వ తేదీ వరకు జిల్లావ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు, వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి కంటి పరీక్షలు చేయించారు. అలాగే జిల్లాలోని పలు విద్యాసంస్థల విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై వ్యాస రచన, క్విజ్, డ్రాయింగ్ పోటీలు నిర్వహించగా, పలువురు విద్యార్థులు ప్రతిభ చూపారు. ఈ సందర్భంగా ప్రతిభ చూపిన విద్యార్థులను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో శనివారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అభినందించారు. వారికి సర్టిఫికెట్లు అందజేశారు. ట్రాఫిక్ నియమాలు, రోడ్డు భద్రతా చర్యలపై కుటుంబ సభ్యులకు, సమీప ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ కుమార్, వివిధ పాఠశాలల బాధ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

కొడిమ్యాల. ఏప్రిల్ 18(మనం న్యూస్ ): జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో తిర్మలాపూర్ గ్రామంలో బాల్య వివాహాలపై అవగాహన జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహాల పై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామ పంచాయతీ కార్యాలయంలో విసిపిసి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా సఖి కేంద్రం శారద మాట్లాడుతూ తల్లులకు, కిశోర బాలికలకు బాల్య వివాహాల వల్ల జరిగే నష్టాల గురించి వివరించారు. ఆడపిల్లలను రక్షిద్దాం ఆడపిల్లల్ని చదివిద్దాం బాల్య వివాహాలు చేసుకున్నట్లయితే ఆ నేరానికి ఎలాంటి శిక్షలు పడతాయో వారికి వివరించారూ, పిల్లలకు చిన్న వయసుల పెళ్లిళ్లు చేసినట్లయితే వారికి మానసికంగా శారీరకంగా ఎదుగుదల ఉండదు కాబట్టి మాతృ మరణాలు శిశు మరణాలు ఎక్కువ జరిగే అవకాశం ఉంటుంది అన్ని వివరించడం జరిగింది. చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, పోలీస్ హెల్ప్ లైన్ నెంబర్100, మహిళా హెల్ప్ లైన్ నెంబర్ 181, జాతీయ అత్యవసర హెల్ప్ లైన్ నెంబర్ 112, అత్యవసర వైద్య హెల్ప్ లైన్ నెంబర్108, ఆపదలో ఉన్న అమ్మాయి హెల్ప్ లైన్ నెంబర్ 8712670783,సైబర్ నేరాలు హెల్ప్ లైన్ నెంబర్ 1930 దివ్యాంగుల హెల్ప్ లైన్ నెంబర్ 155326, వృద్ధుల హెల్ప్ లైన్ నెంబర్ 14567 లా గురించి అవగాహన కల్పించారు.బాల్య వివాహాలు జరగకుండా ఉండేందుకు ప్రతిజ్ఞ కూడా చేయించారు. సర్పంచ్ తైదల అంజయ్య, పంచాయతీ కార్యదర్శి నవీన్, ఉప సర్పంచ్ పి.ప్రశాంత్ రెడ్డి, వార్డ్ మెంబర్స్,అంగన్వాడి టీచర్స్,విలేజ్ లెవెల్ చైల్డ్ ప్రొటెక్షన్ కమిటీలను ఏర్పాటు చేయడం జరిగింది.



## తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకుందాం : జడ్జి దుర్గం గణేశ్



సుల్తానాబాద్ ఏప్రిల్ 18 (మనం న్యూస్): రక్తదానం చేసి తలసేమియా వ్యాధిగ్రస్తులను ఆదుకుందామని జూనియర్ సివిల్ జడ్జి దుర్గం గణేశ్ అన్నారు. శనివారం తలసేమియా బాధితులకు కోసం మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రతిమ ఫౌండేషన్ సహకారంతో స్థానిక కోర్టు ఆవరణలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్జి గణేష్ తో పాటు పలువురు న్యాయవాదులు, వాకర్స్ అసోసియేషన్ సభ్యులు, కోర్టు సిబ్బంది, యువకులు రక్తదానం చేసారు. ప్రతిమ ఫౌండేషన్ మేనేజర్ వినయ్ కుమార్, బ్లడ్ సెంటర్ మేనేజర్ డాక్టర్ నిరంజన్ సిబ్బంది రక్తాన్ని సేకరించారు. శ్రీకర కో ఆపరేటివ్ సొసైటీ బ్రాంచి మేనేజర్ అంతటి సంతోష్ కుమార్ రక్తదాతలకు పండ్లు , ద్రాక్ష పండ్ల రసాలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా జడ్జి గణేష్ మాట్లాడుతూ రక్తదానం ద్వారా తలసేమియా బారిన పడిన చిన్నారుల ప్రాణాలను కాపాడిన వారమవుతామని అన్నారు. రక్తదానం ప్రాణ దానం తో సమానమని అన్నారు. అనంతరం ప్రతిమ హాస్పిటల్ వారి సర్టిఫికెట్స్ ను జడ్జి గణేష్ రక్తదాతలకు అందజేశారు. సరిపిహెక్ట్స్ ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు వొడ్నాల రవీందర్, ప్రధాన కార్యదర్శి అవునూరి సత్యనారాయణ, ఏజీపీ దూడం ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు ఆవుల శివకృష్ణ, స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షుడు ముస్త్యాల రవీందర్, కార్యదర్శి అమిరిశెట్టి తిరుపతి, న్యాయవాదులు పడాల శ్రీరాములు, బోయిని భూమయ్య, సామల రాజేంద్ర ప్రసాద్, పెగడ శ్యామ్ సుందర్, కోడం అజయ్, చీకటి సంతోష్, వంగల యుగేందర్ రెడ్డి, బొబ్బిలి శ్యామ్, వేముల స్నేహ, లెక్కల గంగాధర్, కోర్టు సిబ్బంది, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత



గంగాధర, ఏప్రిల్ 18, ( మనం న్యూస్ ): వాహన చోదకులు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని, రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అధికారులు పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న “ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక”లో భాగంగా నిర్వహిస్తున్న అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా గంగాధర మండలం మధురానగర్‌లోని శుభమస్తు ఫంక్షన్ హాల్లో రోడ్ సేఫ్టీ పై పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, ఆయా శాఖల అధికారులు హాజరై మాట్లాడుతూ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని, ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని తెలిపారు. ఇలాంటి అవగాహన కార్యక్రమాలు సమాజంలో బాధ్యతాయుతమైన ప్రవర్తనను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా యువతీ యువకుల్లో రోడ్డు భద్రతపై చైతన్యం కల్పించేందుకు మహిళలకు హెల్మెట్లు పంపిణీ, అలాగే డ్రైవర్లకు యూనిఫారాలు పంపిణీ, ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి, అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రూరల్ ఏసీపీ విజయ్ కుమార్, చొప్పదండి సర్కిల్ ఇన్స్పెక్టర్ ప్రదీప్ కుమార్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీకాంత్ చారి, ఎంపీడీవో రాము , తహశీల్దార్ రజిత, గంగాధర ఎస్సై వంశీకృష్ణ , చొప్పదండి ఎస్సై నరేష్ రెడ్డి తో పాటు వివిధ శాఖల అధికారులు, అన్ని గ్రామాల సర్పంచులు, రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, యువకులు, డ్రైవర్లు, మహిళలు, ప్రజలు, యువత పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



సుల్తానాబాద్, ఏప్రిల్ 18 (మనం న్యూస్): ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, ఏదైనా ప్రమాదం జరిగితే హెల్మెట్ ఉంటే ప్రాణాలతో బయటపడవచ్చని పెద్దపల్లి డిసిపి రామ్ రెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ పట్టణంలోని తెలంగాణ చౌరస్తాలో శనివారం అరైవ్ ఆ లైవ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటి నుండి ద్విచక్ర వాహనంపై బయటకు వెళ్లిన వ్యక్తి తిరిగి ఇంటికి క్షేమంగా చేరాలనేదే ఈ కార్యక్రమం ఉద్దేశమని అన్నారు, అలాగే రోడ్డు ప్రమాదాల నివారణకు గాను ప్రతి ఒక్కరూ రూల్స్ పాటించాలన్నారు. ఈ సందర్భంగా పలువురు ద్విచక్ర వాహనదారులకు పోలీసులు ఉచితంగా హెల్మెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సిఐ సుబ్బారెడ్డి, ఎస్సై చంద్రకుమార్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, వైస్ చైర్మన్ అంతటి పుష్పలత, కమిషనర్ రమేష్, పలువురు సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, వాహనదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# నర్వలో త్రాగునీటి సమస్యకు పరిష్కారం



జైపూర్,ఏప్రిల్:18 (మనం న్యూస్):జైపూర్ మండలం నర్వ గ్రామంలో 1వ వార్డులో నెలకొన్న తాగునీటి సమస్యకు సత్వర పరిష్కారం లభించింది. వార్డులో నీటి ఎద్దడి తలెత్తిందని స్థానికులు తెలపడంతో, సర్పంచ్ ఆగిడి స్రవంతి వెంటనే స్పందించి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు ఆగిడి లింగయ్య ఆధ్వర్యంలో నూతన మోటార్, స్టార్టర్‌ను తెప్పించి ఏర్పాటు చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గ్రామంలో ప్రజలకు ఎలాంటి మౌలిక సదుపాయాల ఇబ్బందులు కలగకుండా చూడటమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.త్రాగునీటి సమస్యను త్వరితగతిన పరిష్కరించినందుకు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రామగిరి వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, వార్డు సభ్యురాలు బండారి శంకరమ్మతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# కిష్టాపూర్‌లో అదనపు కలెక్టర్ పర్యటన



జైపూర్,ఏప్రిల్:18 (మనం న్యూస్):జైపూర్ మండలం కిష్టాపూర్ గ్రామపంచాయతిలో జిల్లా అదనపు కలెక్టర్ పి చంద్రయ్య జిల్లా పంచాయతీ అధికారి డి వెంకటేశ్వరరావు తో కలిసి శనివారం ఆకస్మికంగా పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామంలో అమలవుతున్న ఇందిరమ్మ ఇండ్లు, గృహ జ్యోతి, రైతు భరోసా, రుణమాఫీ, ఉచిత రేషన్ వంటి సంక్షేమ పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. రుమ్మిపూర్ గ్రామం 'ప్రధానమంత్రి అనుసూచిత్ జాతి అభ్యుదయ యోజన' కింద ఎంపిక కావడంతో, గ్రామంలో పర్యటించి అవసరమైన మౌలిక సదుపాయాలను గుర్తించారు.అనంతరం అంగన్‌వాడీ కేంద్రంలోని రికార్డులను, భోజన పట్టికను తనిఖీ చేశారు. గ్రామంలో 99 రోజుల ప్రణాళికలో భాగంగా పారిశుధ్య పనులను వేగవంతం చేయాలని, నాళీల పూడికతీత తీయించి ప్లాస్టిక్ రహిత గ్రామంగా మార్చాలని పంచాయతీ కార్యదర్శిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందుపట్ల పాప రెడ్డి, సర్పంచ్ దుర్గం మహేష్, ఎంపీడీవో సత్యనారాయణ, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# ఘనంగా హిందూ సమ్మేళనం బైక్ ర్యాలీ



మల్యాల, ఏప్రిల్ 18,( మనం న్యూస్):మల్యాల మండలంలోని పలు గ్రామాలలో హిందూ సమ్మేళనం కమిటీ ఆధ్వర్యంలో హిందూ సమ్మేళన బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా గుడిపేట, ముత్యంపేట,కొండగట్టు, బల్వంతపూర్, సర్వాపూర్,తదితర గ్రామాలలో బైక్ ర్యాలీ నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ హిందూ సమాజంలో ఐక్యత, ధర్మ రక్షణ, సంప్రదాయ విలువల పరిరక్షణ లక్ష్యంగా ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. సమాజంలోని అన్ని వర్గాల ప్రజలను ఒకే వేదికపైకి తీసుకురావడం, యువతలో చైతన్యం పెంపొందించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. భావితరాల్లో హిందూ జాగృతి కలిగించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. పిల్లలకు క్రమశిక్షణతో పాటు హిందూ మతంపై అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని తెలిపారు. ఝాన్సీ లక్ష్మీబాయి, ఛత్రపతి శివాజీ వంటి వీరులలా ఎదిగి సమాజానికి ఉపయోగపడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మల్యాల ఉప మండల హిందూ సమ్మేళనం కమిటీ తది తరులు పాల్గొన్నారు.

# కుందారంలో అగ్నిప్రమాదం..శ్రీగంధం చెట్లు, పైపులు దగ్ధం

జైపూర్,ఏప్రిల్ 18(మనం న్యూస్):జైపూర్ మండలంలోని కుందారం గ్రామంలో శనివారం భారీ అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.గ్రామానికి చెందిన ఓ రైతు తన పత్తి చేనులోని చెత్తను తగులబెడుతుండగా... అనుకోకుండా మంటలు ఒక్కసారిగా పక్కనే ఉన్న కోల తిరుపతి అనే రైతు తోటకు వ్యాపించాయి. ఈ ప్రమాదంలో తిరుపతికి చెందిన విలువైన శ్రీగంధం చెట్లు, సాగు నీటి పైపులు పూర్తిగా కాలిపోయాయి.స్థానికుల సమాచారంతో వెంటనే ఫైర్ ఇంజన్ ఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపు చేసింది. సకాలంలో అగ్నిమాపక సిబ్బంది స్పందించడంతో మంటలు ఇతర పొలాలకు వ్యాపించకుండా ఆగిపోయాయి.తన నష్టానికి కారణమైన సదరు రైతుపై పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు బాధితుడు తిరుపతి తెలిపారు.

# ఇన్సెంటివ్ రికవరీ నిర్ణయంపై డీసీసీబీ ఉద్యోగుల గర్జన



ఇబ్రహీంపట్నం, ఏప్రిల్ 18 (మనం న్యూస్): జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (డీసీసీబీ) ఉద్యోగులకు గతంలో అందజేసిన ఇన్సెంటివ్ మరియు ఎక్స్‌గ్రేషియాను తిరిగి రికవరీ చేయాలన్న ఉన్నతాధికారుల నిర్ణయాన్ని నిరసిస్తూ ఇబ్రహీంపట్నం బ్రాంచ్ ఉద్యోగులు ఆందోళన బాట పట్టారు. తెలంగాణ కోఆపరేటివ్ సెంట్రల్ బ్యాంక్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ పిలుపు మేరకు శనివారం బ్రాంచ్ ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు కలీమ్ పాషా మాట్లాడుతూ.. బ్యాంకులు లాభాల్లో ఉన్నప్పుడు నిబంధనల మేరకే పాలకవర్గాలు ఇన్సెంటివ్‌లు ప్రకటించాయని, ఇప్పుడు వాటిని వెనక్కి తీసుకోవాలని చూడటం ఉద్యోగులను వంచించడమేనని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ మేనేజర్ రామకృష్ణ, ఫీల్డ్ ఆఫీసర్ మారుతి, సిబ్బంది వినయ్, ప్రసాద్, హరితేజ, రవి, హరీష్ తదితరులు పాల్గొని నినాదాలు చేశారు.

# మహిళా బిల్లును అడ్డుకున్న కాంగ్రెస్ పార్టీ మహిళలకు పెద్ద శత్రువుగా చరిత్రలో నిలిచిపోతుంది



కోరుట్ల ఏప్రిల్ 18 (మనం న్యూస్) : భారతీయ జనతా పార్టీ జిల్లా శాఖ పిలుపు మేరకు కథలాపూర్ మండల కేంద్రంలో బీజేపీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి ఆధ్వర్యంలో మహిళా బిల్లును వ్యతిరేకించిన ఇండియా కూటమి దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. మహిళా సాధికారతకు చీకటి రోజు అని నాయకులు అన్నారు. మహిళా బిల్లును అడ్డుకున్న మూర్ఖుల్లారా ఖబర్దార్..కాంగ్రెస్ డౌన్ డౌన్..అంటూ నినాదాలు చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షులు రాచమడుగు వెంకటేశ్వరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కథలాపూర్ మహేష్, మండల ప్రధాన కార్యదర్శి నరెడ్ల రవి, సీనియర్ నాయకులు బద్రి సత్యం, కాసోజీ ప్రతాప్, వొడ్డాటి సునీల్,ఆరే శివకుమార్, పిడుగు ఆనంద్ రెడ్డి, జిల్లా సత్యం, కల్లెడ ప్రసాద్, కంటే రాజాం, తునికి భూమయ్య, పాలేపు నరేష్, యాటకర్ల నరేందర్, కోరుట్ల రాజేష్, అన్నం మహేష్, దండవేణి గంగాధర్, పొన్నోజీ ప్రభూ, పంభాల రాజేందర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ వైస్ చైర్మన్‌గా అవకాశం కల్పించాలి



జమ్మికుంట, ఏప్రిల్ 18 (మనం న్యూస్): రాష్ట్రంలో ఎంతో కాలంగా పెండింగ్ లో ఉన్న నామినేటెడ్ పోస్టుల భర్తీకి కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిసారిస్తున్న నేపథ్యంలో తనకు తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ వైస్ ఛైర్మన్ గా అవకాశం కల్పించాలని కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామానికి చెందిన ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి పింగిలి రాకేష్ కోరుతున్నారు. తాను కాంగ్రెస్ పార్టీకి వీరాభిమానినని, 2015లో తమ స్వగ్రామమైన కోరపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పని చేసినట్లు చెప్పారు. తన పనితీరును గుర్తించి కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ నాయకులు తనను 2017లో పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడిగా నియమించడం జరిగిందన్నారు. ఆ సమయంలో తమ గ్రామంలో దూప దీప నైవేద్యాలకు నోచుకోని శివాలయాన్ని దేవదాయ శాఖ పరిధిలోకి తీసుకోవాలని 26 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగిందన్నారు. అప్పటి మాజీ ఎంపీ, ప్రస్తుత రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తనకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింప చేశారని గుర్తు చేశారు. తన రిలే దీక్షల ఫలితంగా ప్రస్తుతం శివాలయం దేవాదయ శాఖ ఆధీనంలో ఉందని అన్నారు. 2018 సంవత్సరంలో ముదిరాజ్ కులస్తులను బిసి(డి) నుంచి (ఏ)కు మార్చాలని నియోజకవర్గ వ్యాప్తంగా మండలాల తహసీల్దారులకు వినతి పత్రాన్ని అందజేయడం జరిగిందన్నారు. తన పనితీరును గుర్తించి ముదిరాజ్ సేవాసమితి యూత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినట్లు చెప్పారు. 2018 సంవత్సరంలో ఇల్లందకుంట శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయంలో వివాహం చేసుకున్న నిరుపేద దంపతులకు పుస్తె మట్టెలను అందజేసినట్లు చెప్పారు. 2018లో కాంగ్రెస్ పార్టీ తన పని తీరును గుర్తించి ఫిషర్మెన్ కాంగ్రెస్ కరీంనగర్ జిల్లా కన్వీనర్ గా నియామకం చేయడం జరిగిందని అన్నారు. 2019లో కోరపల్లి చెరువు శిఖం భూములను కొంతమంది కబ్జా చేయగా రెవెన్యూ అధికారులతో మాట్లాడి కబ్జాదారుల నుండి భూమిని స్వాధీనం చేసుకుని చెరువుగా మార్చడం జరిగిందన్నారు. కరోనా సమయంలో సైతం కరోనా బారిన పడిన బాధితులకు చికెను కోడి గుడ్లను పంపిణీ చేసినట్లు చెప్పారు. 2022లో భారత్ జూడో యాత్రలో సభ్యునిగా ఎన్నిక కావడం జరిగిందన్నారు. నారాయణఖేడ్ లో రాహుల్ గాంధీ చేపట్టిన పాదయాత్రలో పాల్గొన్నట్లు చెప్పారు. అంతేకాకుండా 2023లో రేవంత్ రెడ్డి హుజురాబాద్ నియోజకవర్గం చేసిన పాదయాత్ర, బట్టి విక్రమార్క చేసిన పాదయాత్రలో పాల్గొని స్థానిక సమస్యలను వారి దృష్టికి తీసుకువచ్చినట్టు చెప్పారు. 2023 నుంచి ఫిషర్మెన్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శిగా పనిచేస్తున్నానని అన్నారు. కాంగ్రెస్ పార్టీ తనకు అప్పగించిన ఏ బాధ్యతను అయిన అంకుఠిత దీక్షతో పనిచేసుకుంటూ వెళ్తున్నానని అన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం నామినేటెడ్ పోస్టులను భర్తీ చేసేందుకు దృష్టి సారిస్తున్న నేపథ్యంలో తనకు తెలంగాణ ఫిషరీస్ ఫెడరేషన్ వైస్ ఛైర్మన్ గా అవకాశం కల్పించాలని కోరారు.